


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 16-10-2020 | VIJAYABHANU DAILY ∗ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 33 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించాలి

### కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో సంస్కరణలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి : కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సిఫార్సులకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థలైన (యూఎల్‌బీ) కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో చేపట్టాల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక (ఎస్ఓపీ) రూపొందించాలని అధి?కారులను ఆదేశించారు. గురువారం నాటి ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ నీలం సాహ్ని, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్యామలరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ విజయకుమార్‌తో పాటు, ఆ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీల ఆదాయాన్ని ప్రభుత్వం ముట్టుకోదని, ఆ డబ్బును స్థానికంగానే ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు. పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాల కోసం ఈ మొత్తాన్ని వ్యయం చేయాలని అధికారులను ఆదేశించారు. “మున్సిపాలిటీల ఉద్యోగుల జీతభత్యాలను 010 పద్దు ప్రకారం ప్రభుత్వమే చెల్లిస్తుంది. మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించాలి. ఆ దిశగా అడుగులు వేయాలి” అని ఆకాంక్షించారు.

**శానిటేషన్ క్లీనింగ్**

“శానిటేషన్ బాగుండాలి, వాటర్ అండ్ సీవరేజ్ కూడా పక్కాగా ఉండాలి. ప్రతి రోజూ తప్పనిసరిగా చెత్తను తరలించాలి. వీధులనూ పరిశుభ్రం చేయాలి, డ్రైనేజీలను తరుచూ క్లీన్ చేయాలి. శానిటేషన్, వాటర్ అండ్ సీవరేజ్‌కు సంబంధించి రోజువారీ నిర్వహణ వ్యయాన్ని (ఓ అండ్ ఎం) మాత్రమే ఛార్జీలుగా వసూలు చేయాలి. ఎస్ఓపీ రూపొందించాలి. మున్సిపాలిటీలలో ఆదాయం ఎంత వాటి వ్యయం ఎంత జీతాల కోసం ఎంత ఖర్చు చేస్తున్నారు. అభివృద్ధి పనులకు ఎంత వ్యయం చేస్తున్నారు వంటి అన్నీ తెలుసుకుని, ఇంకా ఏం చేస్తే బాగుంటుందన్న దానిపై ఎస్ఓపీ రూపొందించండి” అని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

## దేశానికి ఎనలేని సేవ చేశారు : మోదీ



అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఒక శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఆయన చేసిన ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఆయన జీవితం కోట్లమందికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈమేరకు ఓ అబ్దుల్ కలాంకు సంబంధించిన ఓ వీడియోను షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అబ్దుల్ కలాంకు నివాళు లర్పించారు. ‘డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఒక విజనరీ లీడర్, దేశ ఖ్యాతిని అంతరిక్షం వరకూ తీసుకువెళ్లారు. ఆయన నిరంతరం ఆత్మనిర్భర్ భారత్ కోసం తపించేవారు. విద్య, శాస్త్ర రంగాల్లో కలాం సేవలు నిరుపమానం. ప్రేరణదాయకం’ అని ట్వీట్ చేశారు.

## ‘మిస్సైల్ మ్యాన్’కి సీఎం జగన్ నివాళి



అమరావతి : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 89వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.

‘భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం కోట్లాదిమందికి స్ఫూర్తిదాయకం. మిస్సైల్ మ్యాన్‌గా, ప్రజల ప్రెసిడెంట్‌గా గుర్తింపు తెచ్చుకున్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు మరో అవకాశం

### జాయింట్ అడ్మిషన్స్ బోర్డు నిర్ణయం

అమరావతి: జేఈఈ అడ్వాన్స్‌డ్ - 2020లో అవకాశం దక్కని అభ్యర్థులకు మరో అవకాశం ఇవ్వాలని కేంద్ర మానవ వనరుల శాఖ పరిధిలోని సంబంధిత జాయింట్ అడ్మిషన్ల బోర్డు నిర్ణయించింది. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కోవిడ్- 19 కారణంగా పరీక్షలకు హాజరుకాలేకపోయిన, అడ్వాన్స్‌డ్‌కు సరైన సన్నద్ధత లేక సఫలం కాలేకపోయిన తరువాయి 2లో..



## బెజవాడలో రెచ్చిపోయిన ప్రేమోన్మాది

- విజయవాడలో ఉన్మాది ఘాతుకం
- ఇంజనీరింగ్ విద్యార్థినిపై కత్తితో దాడి

విజయవాడ : నగరంలో ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. ఓ ఇంజనీరింగ్ విద్యార్థిపై కత్తితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం తనను తాను కత్తితో పొడుచుకున్నాడు. పోలీసులు తరువాయి 2లో..

## రాష్ట్రంలో శాంతి భద్రతలు భేష్

### - డీజీపీ గౌతం సవాంగ్




ఒంగోలు సబర్బన్: ‘రాష్ట్రంలో శాంతి, భద్రతలు భేషుగ్గా ఉన్నాయి. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయి. పోలీసుల మీద ఆరోపణలు వచ్చినా నిష్పక్షపాతంగా తరువాయి 2లో..

## ఏపీలో మరో 3 రోజుల పాటు వర్షాలు

అమరావతి : ప్రస్తుతం కొనసాగుతున్న వాయుగుండం దక్షిణ మధ్య మహారాష్ట్ర ఆనుకుని ఉన్న దక్షిణ కొంకణ్ వద్ద తీవ్ర అల్పపీడనంగా కొనసాగుతుంది.

దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్యస్థ ట్రోపో స్పియర్ స్థాయిల వరకు కొనసాగుతున్నట్లు అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి మహారాష్ట్రకు దగ్గరలోని తూర్పు మధ్య అరేబియా సముద్రములోనికి ప్రవేశించే అవకాశం ఉంది. ఈ అల్పపీడనం తదుపరి 48 గంటలలో మహారాష్ట్ర-దక్షిణ గుజరాత్ తీరాలను ఆనుకుని తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా దానిని ఆనుకుని ఉన్న ఈశాన్య అరేబియా సముద్ర ప్రాంతాలలో వాయుగుండముగా ఈ వాయుగుండం క్రమేపి పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తూర్పు అరేబియా సముద్రం వరకు 18 అక్షాంశాల వెంబడి ఉత్తరాంధ్ర, తెలంగాణ దక్షిణ మధ్య మహారాష్ట్ర దానికి ఆనుకుని ఉన్న దక్షిణ కొంకణ్ వద్ద కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనానికి అనుబంధంగా 1.5కిమీ నుంచి 3.1కిమీ ఎత్తు మధ్య ఉపరితల ద్రోణి కొనసాగుతున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో అక్టోబర్ 19వ తేదీన మధ్య అరేబియా సముద్రంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచన :**

ఉత్తర కోస్తాంధ్ర, యానాం, దక్షిణా కోస్తాంధ్ర, రాయలసీమలో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. అలాగే శనివారం ఉత్తర, దక్షిణా కోస్తాంధ్రలతో పాటు రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

- ప్రజలకు ఏమాత్రం అసౌకర్యం కలగరాదు
- విద్యుత్ శాఖకు ముఖ్యమంత్రి ఆదేశం
- వరద ప్రాంతాల్లో విద్యుత్ పరిస్థితిపై సమీక్ష
- వివరాలు వెల్లడించిన ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్




అమరావతి: యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని విద్యుత్ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్త పడాలన్నారు. ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, వరదల సమయంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా తగిన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. తుపాను, వరదల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సీఎం విద్యుత్ ఉన్నతాధికారులతో తరువాయి 2లో..

## పంటనష్టం వివరాలు నమోదులో పారదర్శకత పాటించాలి

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : వరదలలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించటం జరుగుతుందని రాష్ట్రపర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వర్షాలు, వరదలు, ఆస్థి, పంటనష్టాలపై జిల్లా కలక్టరు మరియు వివిధశాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ అధికార యంత్రాంగల ముందస్తు అప్రమత్తతతో ఆస్థి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగామన్నారు. వరదలలో చనిపోయిన వారికి 48 గంటలలో పరిహారం అందిస్తున్నామని, ములగాడ లో చనిపోయిన ఇద్దరికి 4 లక్షల వంతున పరిహారం అందించడం జరిగిందని, మిగిలిన వారికి కూడా పరిహారం అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో శారదానది,యలమంచిలి నియోజకవర్గంలో వరహానది , పాయకరావుపేట నియోజకవర్గంలో తాండవ నది పొంగుట వలన పంటనష్టం జరిగిందన్నారు.

జిల్లాలో 30 మండలాలకు చెందిన 285 గ్రామాలలో 13135 మంది రైతులకు చెందిన 5075 హెక్టార్లలో వరి, 666 హెక్టార్లలో చెరకు, 54 హెక్టార్లలో ఇతర పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. ఉద్యానవనశాఖకు సంబంధించి 84 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. 9 ఇళ్లు పూర్తి గాను, 96 ఇళ్లు పాక్షికంగాను దెబ్బతిన్నాయని, 157.76 కిలోమీటర్లరోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటుకు సంబంధించి 372 పోల్స్ దెబ్బతిన్నాయని వాటిని వెంటనే బాగుచేయడం జరిగిందని తెలిపారు. జి.వి. యం .సి.,యలమంచిలి మున్సిపాలిటీ, మత్సశాఖ కు సంబంధించి నష్టాలపై ప్రాధమిక నివేదికలు అందాయని జిల్లా వ్యాప్తంగా అన్నిశాఖలకు సంబంధించి రూ. 8545.53 లక్షలు నష్టం జరిగినట్లుగా ప్రాథమిక అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. పంటనష్టం వివరాలను గ్రామ సచివాలయాలలో ప్రదర్శిస్తారని, ఎవరైనా రైతులు వారి పంటనష్టం వివరాలు నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంటనష్టం వివరాలు నమోదు, పరిహారం పంపిణీ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా ఉంటుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత కాలంలో పడవలసిన వర్షపాతం కంటే 500 శాతం ఎక్కువ వర్షపాతం నమోదయిందని తెలిపారు.

ఈ నెల 12,13,14 తేదీలలో భీమిలి, ఎస్. రాయవరం,యలమంచిలి, సబ్బవరం, విశాఖ అర్బన్, గాజువాక, రాంబిల్లిలలో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, పంచాయతీరాజ్,రోడ్లు, భవనాలు, ఇరిగేషన్, మత్సశాఖ అధికారులు జిల్లా లో సంభవించిన నష్టాలను అంచనా వేసి ప్రాదమిక నివేదికలు సమర్పించారని, రాగల రెండురోజులలో పూర్తి వివరాలు సేకరించి నష్ట పరిహారం చెల్లింపు నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.



# పన్నులు వసూలు వేగవంతం చేయాలి

### - అదనపు కమిషనర్ ఆశాజ్యోతి



విశాఖపట్నం : ఈ నెల చివరినాటికి 65శాతం పన్నులు వసూలు చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆశాజ్యోతి అన్నారు. ఆమె బుధవారం సాయంత్రం జీవీఎంసీ సమావేశ మందిరంలో జోనల్ కమిషనర్లు, రెవిన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2020 -21 ఆర్థిక సంవత్సరంలోని ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, వాణిజ్య సముదాయాలు, ట్రేడ్ లైసెన్సులు మొదలైన వాటి నుండి సెప్టెంబర్ చివరి నాటికి 65శాతం పన్నులు వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ మధ్య నూతనంగా ఏర్పడిన వాణిజ్య సముదాయాలను, ఇళ్లను గుర్తించి వాటికి పన్నులు వేయాలని ఆదేశించారు. చాలా కాలంగా తక్కువ పన్నుగల గృహ సముదాయాలు, వాణిజ్య సముదాయాలు గుర్తించి వెంటనే పన్ను రివైజ్ చేయాలని ఆదేశించారు. వార్డుల పరిపాలన(అడ్మిన్) కార్యదర్శులను భాగస్వాములను చేసి పన్నులు వసూల్లును వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజా అభ్యర్ధనలను కాలాతీతం కాకుండా, ముందుగానే పరిష్కరించాలన్నారు. ఏవైనా దరఖాస్తులు ఎస్.ఎల్.ఏ. దాటి వెళ్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని జోనల్ కమిషనర్లతో పాటు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు



భీమునిపట్నం : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి. జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భీమునిపట్నం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లయన్.డాక్టర్. సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మిసైల్ మాన్ గా పిలవబడే అబ్దుల్ కలాం బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ సాంకేతిక అభివృద్ధి కి కృషి చేశారనీ చెప్పారు. కలాం తన పుస్తకం ఇండయా 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రణాలికను సూచించారనీ అన్నారు. భారతదేశం యొక్క అత్యున్నత పురస్కారం భారతరత్న తో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజ్ పురోహిత్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఎం. జనార్ధన్ రావు, పి.రాజేంద్ర ప్రసాద్, కె. రాజారావు, తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆనందపురం. మండలం బిజేపి ఆధ్వర్యంలో ఆనందపురం మండలం లో గల అయ్యవారి కణమా గ్రామంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో ఆనందపురం మండలం బిజేపి మండల పార్టీ అధ్యక్షులు,పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజేపి మండల నాయకులు, మీసాల రాము నాయుడు, ఆధ్వర్యంలో, అబ్దుల్ కలాం , విగ్రహం నకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, మాట్లాడుతూ,అబ్దుల్ కలాం గొప్పతనం గురించి వివరించారు. ప్రతి సంవత్సరం,లాగే ఈ సంవత్సరం కూడా, మీసాల రామ నాయుడు సొంత నిధులతో, 60 మంది వృద్ధులకు, వికలాంగులకు, పళ్ళు, రొట్టెలు, పిల్లలకు, బిస్కెట్లు, చాక్లెట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, బిజేపి యువ నాయకులు పి. సాయి రమేష్, కడగల్ల నాగరాజు,బిజేపి మండల కార్యదర్శి, జి. లక్ష్మీ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కిక్ బాక్సింగ్ సంఘానికి రాష్ట్ర సంఘం గుర్తింపు



విశాఖసిటీ: గత 20 సంవత్సరాలుగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరుపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశాఖ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కి ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రిజిస్టర్డ్ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు కాళ్ళ అప్పారావు జిల్లా కిక్ బాక్సింగ్ సంఘము సమావేశంలో మాట్లాడుతూ ఈ ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ సంఘంకు నూతన కార్యవర్గాన్ని ప్రగటిచడం జరిగింది. అధ్యక్షుడుగా నీలాపు శ్రీనివాసరావు, మాస్టర్స్ గా జి.రాజేష్, ప్రసాద్ మాస్టర్, రాంబో కానక రాజు, కార్యదర్శి గా డి. ఏ. రావు, ఉప కార్యదర్శిగా యర్రయ్య, కోశాధికారిగా ఏ. త్రినాధ్, సహాయ కోశాధికారిగా జానకిరామ్, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా ఇంటి సామ్ సన్, రాజశేఖర్, రమాదేవీలు, మెంబెర్లుగా మధు, కె.జ్యోతి, ముఖ్య సలహాదారులుగా, కాళ్ళ అప్పారావు, కిలాని సింగ్, టెక్నికల్ డైరెక్టర్స్ గా బి.నరేష్, యన్. సోము తదితరులు ఎన్నికయ్యారు.



*విజయవాడలో శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాతను దర్శించుకొని విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ప్రజలందరూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని, సుఖ సంతోషాలు & ఆయురారోగ్యాలు కలుగజేయాలని కోరుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.*

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో 11కెవి పీడర్ సంబంధించిన ఫీడర్‌పై లైన్ నిర్వహణ పనులు కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎపిహెచ్‌బి కాలనీ, స్టేడియం ఏరియా, బాబా నగర్, సంకేతిక కాలేజీ ఏరియా, సీతారామరాజు లేఅవుట్, ట్రాఫిక్ పోలీస్ ఏరియా తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

### అబ్దుల్ కలాంకు నివాళులు అర్పించిన నాగోతి శివాజీ



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి మధురవాడ లో చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విశాఖ జిల్లా తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ నాగోతి శివాజీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం 90 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం నాగోతి శివాజీ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవికి ముందు, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) , ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) తో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారు. భారతదేశం యొక్క "మిస్సైల్ మాన్" అని పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి , వాహన ప్రయోగ సాంకేతిక అభివృద్ధికి కృషిచేశారు ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్రవేత్తగానే కాదు దేశానికి రాష్ట్రపతిగా, యువతకు స్ఫూర్తిధాతగా నిలిచారని కొనియాడారు.

## పోలీసుల సహకారంతో ఇంటికి చేరిన వృద్ధుడు



విశాఖపట్నం : మతి స్థిమితం కొల్పోయి ఇంటి నుంచి బయటకి వచ్చిన వృధున్ని ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లు అతడి ని ఇంటికి చేర్చారు. ఆర్.అండ్.బి కూడలి మర్రిపాలెం వుడా లేఔట్ వద్ద రాత్రి సమయంలో గస్తి నిర్వహిస్తున్న ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లు అటుగా సంచరిస్తున్న పైడి తల్లి ( 85 ) గుర్తించారు . అతడిని ప్రశ్నించిన పోలీసు లు పొంతన లేని సమాదానం చెప్పటంతో అతడిని బుచ్చిరాజు పాలెం జీవీఎంసీ పునరావాస కేంద్రానికి తరలించి ఆశ్రయం కల్పించారు .

అయితే విదులు నిర్వహిస్తున్న పోలీసు లు అతడి ఫోటోను వాట్స్ యాప్ గ్రూప్ లో పెట్టటంతో వృధున్ని గుర్తించిన కుటుంబ సభ్యులు ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసులను సంప్రదించారు . దింతో వృధున్ని పోలీసు లు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు .

ఈమేరకు బ్లుకోడ్స్ సిబ్బంది నారాయణ , లోవ రాజు , రమేష్ లను సి.ఐ సి.హెచ్ ఉమాకాంత్ అభినందించారు.

## *17న వర్చ్యువల్ లోక్ అదాలత్*

శ్రీకాకుళం : వర్చ్యువల్ లోక్ అదాలత్ ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ తెలిపారు. వర్చ్యువల్ లోక్ అదాలత్ పై బ్యాంకు అధికారులతో జిల్లా కోర్టులో గురు వారం సమావేశం నిర్వరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్చ్యువల్ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటారు ఏక్సిడెంటు కేసులు (వాహన ప్రమాద కేసులు), విడాకులు మినహా ఫ్యామిలి డిస్యూట్స్ (విడాకులు మినహా మిగిలిన కుటుంబ కలహాల కేసులు), లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు కేసులు (కార్మిక, యాజమాన్య కేసులు), కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల (రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు) పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు మరో అవకాశం

వారికి ఇదో మంచి అవకాశం. అయితే వీరు జేఈఈ అడ్వాన్స్‌డ్-2021లో పరీక్ష రాయాల్సి ఉంటుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్-2021కు ఈ అభ్యర్థులు 2020 మెయిన్స్ అర్హతతోనే హాజరుకావచ్చు. వీరు 2021 జేఈఈ మెయిన్స్‌ను రాయాల్సిన అవసరం లేదు. కేవలం 2020 జేఈఈ అడ్వాన్స్‌డ్ అభ్యర్థులకు మాత్రమే ఇది పరిమితం. కేవలం ఒక్క అవకాశం మాత్రమే ఇస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.

**జేఏబీ నిబంధనల నుంచి సడలింపు**

కోవిడ్-19ను దృష్టిలో ఉంచుకుని జాయింట్ అడ్మిషన్ల బోర్డు (జేఏబీ) అర్హత తదితర నిబంధనల నుంచి వీరికి సడలింపు ఇచ్చింది. కోవిడ్-19 పాజిటివ్ వచ్చి అడ్వాన్స్‌డ్ పరీక్షకు హాజరుకాలేకపోయిన అభ్యర్థులకు, సఫలం కాలేకపోయిన వారికి సమానావకాశాలిచ్చే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి ఏటా నమోదిత విద్యార్థులలో నాలుగింట ఒక వంతు మంది ఆ పరీక్షకు హాజరు కావడం లేదు.

**సమన్యాయం చేసేందుకు..**

జేఈఈ అభ్యర్థులకు సమన్యాయం చేయడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. 2021 అడ్వాన్స్‌డ్‌కు అవకాశం పొందిన అభ్యర్థులు అదనపు అభ్యర్థులుగా పరిగణిస్తారు. 2021 జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన వారి సంఖ్యకు వీరు అదనం. అర్హతలు, వయసు, ఇతర అంశాల్లో కూడా వీరికి సడలింపు ఇస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్%--%2020కు 2.5 లక్షల మంది అర్హత సాధించగా.. వారిలో 1.50 లక్షల మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం, ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఒక అభ్యర్థికి రెండు ప్రయత్నాలు మాత్రమే అనుమతిస్తున్నారు. ఆయా విద్యార్థులు చివరి సంవత్సరం లేదా ఆ సంవత్సరం పరీక్ష రాయక రెండవ ప్రయత్నంలో ఉన్నవారికి సడలింపు ఇస్తున్నారు. అదే జేఈఈ మెయిన్స్‌ను వరుసగా మూడుసార్లు రాసేందుకు అవకాశం ఇస్తున్నారు. జేఈఈ మూడుసార్లు రాసినా అడ్వాన్స్‌డ్‌ను వరుసగా రెండేళ్లు రాయడానికి మాత్రమే వీలుంటుంది. ఈ సంఖ్యను పెంచాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు.

## బెజవాడలో రెచ్చిపోయిన ప్రేమోన్మాది

తెలిపిన వివరాల ప్రకారం.. క్రీస్తురాజపురం ప్రాంతానికి దివ్య తేజస్విని ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతోంది. స్థానికంగా ఉంటూ పెయింటర్‌గా పని చేస్తున్న నాగేంద్రబాబు అలియాస్ స్వామి కొంతకాలంగా ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. అయితే అతని ప్రేమను ఆమె తిరస్కరించింది. తన ప్రేమను నిరాకరించిందని కక్ష కట్టిన స్వామి.. గురువారం యువతి ఇంటికి వెళ్లాడు. ఇదే విషయంలో వారిద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దాంతో కోపోద్రేకుడైన స్వామి కత్తితో దివ్య తేజస్వినిపై దాడి చేశారు. మెడపై తీవ్ర గాయాలు కావడంతో ఆమెను స్థానికంగా ఉన్న ఈఎస్‌ఐ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దాడి చేసిన అనంతరం స్వామి తనను తాను కత్తితో గాయపర్చుకున్నాడు. ప్రస్తుతం స్వామి కూడా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు భేష్

విచారణ జరిపి కేసులు కూడా నమోదు చేస్తున్నాం'.. అని డీజీపీ డి.గౌతం సవాంగ్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం ప్రకాశం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలో శాంతి, భద్రతలు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. దేశంలోనే ఎక్కడా లేనంతగా సీఎం వైఎస్ జగన్ హోంగార్డులకు జీతాలు పెంచినట్టు చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పోలీస్ సేవా యాప్‌ను రూపొందించామన్నారు. డీజీపీ వెంట అడిషనల్ డీజీపీ శ్రీధరరావు, డీఐజీ వెల్‌ఫేర్ పాల్‌రాజ్, జిల్లా కలెక్టర్ పోల భాస్కర్, నెల్లూరు ఎస్పీ ప్రకాష్ భూషణ్ తదితరులున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

సమీక్షించారు. ఈ వివరాలను ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ నాగులాపల్లి మీడియాకు వెల్లడించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులపై సమగ్ర సమాచారాన్ని అధికారులు సీఎం ముందుంచారు. రాష్ట్రంలో 13,648 ఫీడర్లున్నాయి. తుపాను కారణంగా 170 ఫీడర్ల పరిధిలో బ్రేక్ డౌన్స్ వచ్చాయి. ఇప్పటి వరకు 165 ఫీడర్లలో విద్యుత్‌ను పునరుద్ధరించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. వీటిని కూడా చాలా వరకు పరిష్కరించారు. మొత్తం 1,263 ఫీడర్లలో 23 బ్రేక్ డౌన్ అయ్యాయి. ప్రస్తుతం 22 ఫీడర్లు విద్యుత్ సరఫరా చేస్తున్నాయి.

తాత్కాలిక సిబ్బందిని సిద్ధంగా ఉంచుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో జనరేటర్ల ద్వారా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టే ఏర్పాట్లు చేశామని ఇంధనశాఖ ఉన్నతాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సాధ్యమైనంత వరకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టి, బ్రేక్‌డౌన్స్ రాకుండా చూడగలిగామని ఈపీడీసీఎల్ సీఎండీ నాగలక్ష్మి తెలిపారు.

# ఎన్ఏడీ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అదుపు తప్పిన లారీ

### ఆరుగురు ప్రయాణికులకు తప్పిన ప్రాణాపాయం



విశాఖపట్నం : ఎన్ .ఏడీ ఫ్లేవర్ బిర్జ్ వద్ద గురువారం వెక్కువ జామున అదుపుతప్పి అటుగా వెళ్తున్న ఆటో పై బోల్తా పడింది.ఘటనకు సంబందించి కంచరపాలెం ట్రాఫిక్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. అచ్చుతాపురం నుండి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఎన్ .ఏడీ మీదుగా బిర్లాకుడలి వద్ద గురువారం వెక్కువ జాము సుమారు రెండు గంటల ప్రాంతంలో వాహనానికి డీజిల్ నింపుకొని తిరిగి బిర్లాకుడలి నుండి ఎన్ .ఏడీ మీదుగా పోర్టు కు వెళ్తున్న క్రమంలో ఎన్ .ఏడీ ఫ్లేవర్ బిర్జ్ కిందకి వచ్చే సరికి ఒక్క సారిగా సమీప విబాగాని పైకి దూసుకుపోయి అటుగా వెళ్తున్న ఆటో పై బోల్తా పడింది . ప్రమాదంలో ఆటో పూర్తిగా నుజవ్వగా ఆటో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

విషం తెలుసుకున్న కంచరపాలెం పోలీసు లు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాగ నిద్ర మత్తె ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసు లు బావిస్తున్నారు .



## అభయాంజనేయస్వామి 7వ వార్షికోత్సవ
# విరాళాల సేకరణ ప్రారంభం



లంకెలపాలెం: లంకెల పాలెం జంక్షన్ లో ఉన్న అభ యాంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు వై వి. నరసింహం చేతుల మీదుగా మొదటి విరాళాల సేకరణ గురువారం ప్రారంభించారు. నవంబర్ 13 నుండి 17 తేది వరకు ఐదు రోజుల పాటు వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ పచ్చికోరు రమణమూర్తి, ప్రధాన కార్య దర్శి మడక రమేష్ నాయుడు, యలమర్తి వెంకటరావు, రాఘవాపురపు శ్రీనివాస్ కుమార్, లింగంమల్లు సాయి, బలివాడ మహేశ్వరరావు, సూరపనేని శ్రీనివాసరావు, బోండా నారాయణరావు, తురుసాల నరసింగరావు, మెడిశెట్టి దుర్గారావు, జయతి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే అంకితమైన మహోన్నతుడు
## దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్
### అనాధలకు, పేదలకు దుప్పట్లు పంపిణీ - నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం



విశాఖపట్నం : ప్రజా సేవకే అంకితమైన మహోన్నతుడు దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్ అని పలువురు పెద్దలు కొనియాడారు. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. ఆయన సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఆయన తనయుడు ద్రోణంరాజు శ్రీవాత్సవ, సినీ ప్రముఖులు కొనవెంకట్ జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సి ఎం జహీర్ అహ్మద్, ప్రముఖ సంఘ సేవకులు వీఎంఆర్ ఫౌండేషన్ అధినేత విల్లూరి భాస్కరరావు, సంఘ సేవకులు ఇల్ల రాజు, వెంకట్, ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ బండారు గణపతి స్వామి, ముజీఫ్ ఖాన్, మణికుమార్, యాసిన్ బాబ్జి, సూరాడ అప్పారావుతదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పెద్దలు చేతులమీదుగా నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. అనాధలకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# దేవీపురంలో దసరా బ్రహ్మోత్సవాలు
### అక్టోబర్ 17 నుండి 31 వరకు ప్రత్యేక పూజలు



సబ్బవరం : సబ్బవరం మండలం లోని దేవీపురంలోకొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవీ పీఠంలోప్రతి సంవత్సరం, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి పౌర్ణమి అక్టోబర్ 17 నుంచి 31 తేదీ వరకు 15 రోజులపాటు దసరా బ్రహ్మోత్సవ కార్యక్రమములు అత్యంత శోభాయమానంగా నిర్వహించబడును అని గురువమ్మ అన్నపూర్ణమ్మ,శ్రీ విద్యా ట్రస్టు నిర్వాహకులు కందర్ప ప్రభాకరు విలేకరులకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .శార్వరి నామ సంవత్సర దసరా బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరము వైవిధ్య భరితంగా అమ్మవారిని మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి, దుర్గ, రాజరాజేశ్వరి దేవి రూపాలలో అలంకరణ చేసి తదనుగుణంగా ఆయా ప్రధాన దేవతా హెూమాలు జరుగు తాయని తెలిపారు .మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి దేవీల సమిష్టి స్వరూపిణియైన 'శ్రీ చండికా' పరదేవతను ఈ దసరా బ్రహ్మోత్సవాలలో కొలుచుకునే భాగ్యం భక్తులకు దేవీపురం' అందిస్తోంది.ఈ పుణ్యకాలంలో అనేక కుంకుమ పూజలు, హెూమాలు, పారాయణలు, అభిషేకాలు, ఉచిత ప్రత్యేక విశిష్ట సేవలు నిర్వహించబడును అని తెలిపారు.

23వ తేదీన పిల్లల చదువుల కోసం వాగ్దేమక్షవి హెూమం, బాలా పూజ ఉచితం24వ తేదీనలి, ఉచితంగా కుమారి పూజ, సువాసిని పూజ ,25వ తేదీనాడుఉదయం దంపతి పూజలు ,సాయంత్రం రథోత్సవం. 31వ తేదీన పౌర్ణమినాడు సాయంత్రం అద్భుతమైన జలహారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భక్తులు తప్పనిసరిగా మాస్కు ధరించి రావాలని, సామాజిక దూరం పాటించి కలిగించే విధంగా భక్తులకు దర్శనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో
# మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డా.ఏపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు




విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డా. ఎపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు జరిగాయి. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర మాట్లాడుతూ 1931 అక్టోబర్ 15న రామేశ్వరంలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో కలాం జన్మించారని అన్నారు. 1958లో మద్రాస్ ఐఐటీ నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారని, భారత వాయుసేనలో ఫైటర్ పైలట్ కావాలనేది కలాం కోరిక అని, ఐఏఎఫ్‌లో 8 సీట్లే ఉండగా, కలాం 9వ స్థానంలో నిలవడంతో కొద్దిలో ఆయన ఆ అవకాశాన్ని కోల్పోయారని, ఇంజినీరింగ్ పూర్తయ్యాక ఆయన డీఆర్‌డీవోలో చేరారని అన్నారు. 1969లో ఇస్రోకు బదిలీ అయ్యి, భారతదేశ తొలి స్వదేశీ ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్వీ 3 ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన వ్యవహరించారని తెలిపారు. భారతదేశానికి ఆయన 11వ రాష్ట్రపతిగా వ్యవహరిం చారని, ఎన్డీయే హయాంలో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఎన్నిక య్యారని తెలిపారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ఎన్డీయే ప్రతిపాదిం చగా, కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటించిందని, 2002లో రాష్ట్రపతి అయిన కలామ్ అత్యున్నత పదవిలోనూ నిరాండబరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. రాష్ట్రపతి పదవీ కాలం ముగిశాక కలాం తనకు ఇష్టమైన బోధన రంగం వైపు మళ్లారని, కలాం తన 83వ ఏట 2015 జూలై 27న ఐఐఎం షిల్లాంగ్‌లో విద్యార్థులకు పాఠాలు చెబుతూ వేదిక మీదే ఆయన కుప్పకూలారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ కెకెఎస్ జగపతి రాజా బహదూర్, ఆల్బర్ట్, వర జాకోబ్, చొక్కాకుల రాంబాబు, ప్రసాద్, విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటరీ సచివాలయం వ్యవస్థతో
# మెరుగైన ఫలితాలు

*-73వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థిని భూపతిరాజు సుజాత*



గాజువాక: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ వాలంటరీ, సచివాలయం వ్యవస్థ పనితీరుతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, సత్వర చర్యలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని జీవీయంసీ 73వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థిని భూపతిరాజు సుజాత అన్నారు. కమ్యూనిటీ హాల్ మరమత్తులు నిమిత్తం గ్రామ పెద్దలు భూపతిరాజు సుజాత దృష్టికి తీసుకురావడంతో గురువారం ఆమె వార్డులోని సచివాలయ సేవలను నిర్వహిస్తున్న కమ్యూనిటీ హాలును జీవీయంసీ అధికారులతో పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన, సమస్య పరిష్కరించడంలో గ్రామ వాలంటరీ, సచివాలయ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి ప్రజల కష్టాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం



భీమునిపట్నం : మాజీ రాష్ట్రపతి .అబ్దుల్ కలాం 89 వ జయంతి సందర్భంగా వై సి పి నాయుకులు భీమిలి జూనియర్ కళాశాల లో అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్భంగా వైసిపి నాయుకులు మైలపల్లి షణ్ముఖ రావు మాట్లాడుతూ శాస్త్ర , సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబర్చి భారతరత్న గా ఏ.పీ.జే .అబ్దుల్ కలాం భారతీయతకు నిలువెత్తు ఉదాహరణ. అని అన్నారు భారత రాష్ట్రపతిగా దేశ విదేశాలలో పర్యటించి మన దేశ కీర్తి ప్రతిష్టలను పెంచార నీ భారతదేశ యువతకు మార్గ దర్శకం చేశారు యువత హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. రాష్ట్రపతి హెూదాలో విలాసవంతమైన అధికార భవనములో అతి సామాన్యుడిగా, నిరాడంబరమైన జీవిత మును ఒక్క గదిలోనే గడిపారు.ఈ కార్యక్ర మం లో జూనియర్ కళాశాల ప్రిన్సిఫల్ పి.ఉమా రాణి వై..సీ.పీ నాయకులు అల్లిపిల్లి నర్సింగ రావు, వాసుపల్లి కొండబాబు ,మైలపల్లి లక్ష్మణరావు, కోంఢ్రు రామ సూరప్పడు,అప్పికొండ అప్పలనాయుడు, ఎం. రాము, సి హెచ్. గౌరీ నాయుడు, ఆర్ ప్రభాకర్ నాయుడు, కళా శాల టీచర్స్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా.అబ్దుల్ కలాం 89వ జన్మదిన వేడుకలు



గాజువాక : భారత రత్న, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 89వ జయంతి వేడుకలను ఘంగా నిర్వహించారు. బీసీ రోడ్ టీ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వై.ఎస్.ఆర్.సి.పి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం మన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తిని కొనియాడారు.

తమిళనాడు రాష్ట్రంలో జన్మించి కష్టపడి విద్య అభ్యసించి గొప్ప సైంటిస్ట్ గా, దేశానికి రాష్ట్రపతి గా అందించిన సేవలు మరువలేనివని, ఆయన పదవీ కాలం ముగిసి నప్పటికి ప్రజల మధ్యలో నే గడిపిన మహనీయులు అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎస్.సి సెల్ ప్రధానకార్యదర్శి మారుడిపూడి పరదేశి, నేతలు కటికల కల్పన, రాజన రామారావు, గొందేశి శ్రీనివాస్ రెడ్డి( బుజ్జి) ఇమ్రాన్, కాకినాడ పెంటారావు, రెడ్డి జగన్నాథం, ములకలపల్లి వెంకటేష్, ఎండీ గౌస్, ఓలేటి నూకరాజు, మంగ నాయుడు, సిరసపల్లి వరహాలు, చక్రి తదితరులు పాల్గొన్నారు.



**దక్షిణ నియోజకవర్గం విఎంఆర్‌డి మాజీ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ గారి వర్ధంతి సందర్భంగా 24 వ వార్డు ఘోష ఆసుపత్రి వద్ద వైఎస్ఆర్సిపి కార్యకర్తల తో వర్ధంతి సందర్భంగా సుమారు 400 మందికి భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథిగా ద్రోణంరాజు కుమారుడు శ్రీవాత్సవ్ మహిళా అధ్యక్షురాలు బెహర వెంకటరత్నం మరియు యు.ఎస్ ప్రెసిడెంట్ వైఎస్ఆర్సిపి సన్యాసినాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.**

# జనసేన ఆధ్వర్యంలో అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6,7వార్డుల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారత అణు పితామహుడు, మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం 90వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. 6,7 వార్డుల జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు నాగోతి అమరావతి, పోతిన అనురాధ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బి.వి.కృష్ణయ్య నేతృత్వంలో మధురవాడ చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఆవరణములో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పోతిన అనురాధ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించిన కలాం, ఇంటింటికి వెళ్లి, దినపత్రిక వేస్తూ కుటుంబానికి సహాయంగా ఉంటూ విద్యను అభ్యసించారని, భారత రాష్ట్రపతిగా దేశ విదేశాలలో పర్యటించి మన దేశ కీర్తి ప్రతిష్టలను పెంచారని కొనియాడారు, భారతదేశ యువతకు మార్గ దర్శకంగా నిలచి యువత హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు అని, రాష్ట్రపతి హెూదాలో విలాసవంతమైన అధికార భవంతులు ఉన్నా..అతి సామాన్యుడిగా, నిరాడంబరమైన జీవితమును ఒక్కగదిలోనే గడిపారని కితాబు ఇచ్చారు, కార్యక్రమంలో జనసేన నాయకులు పోతీననానాజీ, సంతోష్ బరాటం,పిల్లా శ్రీనివాస్,సాగర్ మల్ల,జగ్గుపిల్లి నాని,రాజుమాస్టర్,వాంద్రసీ శ్రీనివాస్,శ్రీను, మరియు జనసైనికలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనా



**పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ బృందం**

గొలుగొండ : భారీ వర్షాలకు పంటల నష్టంను అంచనా వేయడానికి వ్యవసాయ శాఖ బృందం గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈ మేరకు కొత్తమల్లంపేట, లింగంపేట గ్రామంలో పత్తి చేనును వ్యవసాయశాఖాధికారి మధుసూధనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ పంటలు నష్టం జరిగినట్లు తెలిపారు. అయితే స్థానిక సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బందికి సమాచారం తెలియజేయాలని తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## క్వాడ్ మోహరింపు

భారత్- చైనా సరిహద్దు పరిణామాల నేపథ్యంలో, దక్షిణాసియాలో దౌత్యలీల ఉన్నత స్థాయికి చేరుకున్నది. భారత్‌పై చైనా స్వరం పెంచింది. మరోవైపు చైనా చుట్టూరా మోహరింపులకు భారత్ కేంద్ర బిందువుగా మారుతున్నది. కేంద్ర పాలిత ప్రాంతంగా భారత్ ప్రకటించడం చట్ట విరుద్ధమనీ, దానిని తాము గుర్తించబోమని చైనా ఇటీవల చేసిన విమర్శ తీవ్రమైనది. భారత్, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు కూటమి (క్వాడ్) కట్టడం తనకు వ్యతిరేకంగానేనని కూడా చైనా ఆరోపించింది. ఇప్పటివరకు చైనా ఈ చతుర్భుజ కూటమిని పట్టించుకోనట్టుగా వ్యవహరించేది. స్వభావరీత్యా గుంభనంగా పావులు కదిపే చైనా, ఆరోపణలకు దిగిందీ అంటే, భారత్ వ్యూహం ఆ దేశాన్ని కలవరపెడుతున్నట్టే. చైనాను కట్టడి చేయడానికి భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది. శీతల హిమాలయాలలో చైనా రాజేసిన ఘర్షణను వెచ్చటి హిందూ మహా సముద్ర జలాల మీదుగా పసిఫిక్ మహా సాగరం వరకు భారత్ విస్తరింప చేసింది.

చైనాకు వ్యతిరేకంగా నాలుగు దేశాల కూటమి (క్వాడ్)ని ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రతిపాదనకు మొదట్లో భారత్ అంతగా స్పందించలేదు. కానీ భౌగోళిక రాజకీయ అనివార్యతలు భారత్‌ను ఆ దిశగా నడిపించుకుపోతున్నాయి. ఈ నెల ఆరవ తేదీన టోక్యోలో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశం క్వాడ్ ఏర్పాటు మార్గంలో మైలురాయి. ఈ చర్చలకు కొనసాగింపుగానే అమెరికా విదేశాంగ కార్యదర్శి స్టీఫెన్ బైగన్ భారత్‌ను సందర్శించి, అనంతరం బంగ్లాదేశ్ చేరుకున్నారు. క్వాడ్ కూటమి కేంద్రకంగా చైనాకు వ్యతిరేకంగా దక్షిణాసియా, దక్షిణ చైనా సముద్ర ప్రాంతాలలోని దేశాలను కూడగట్టడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. క్వాడ్‌ను ఇండో పసిఫిక్ ప్రాంత 'నాటో' కూటమిగా చైనా విమర్శించడాన్ని బట్టి ఇది ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు.

అమెరికాతో భారత్ సాన్నిహిత్యం చైనా కేంద్రకంగా మాత్రమే కాదు. విస్తృత అంతర్జాతీయ వ్యూహంలో భాగంగా రూపొందుతున్నది. భారత్, అమెరికా మధ్య సైనిక సంబంధాల గురించిన నాలుగు మూల ఒప్పందాల్లో మూడింటిపై ఇప్పటికే సంతకాలు జరిగాయి. నాలుగవదైన ప్రాదేశిక గుర్తింపు ఒప్పందంపై చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 26, 27వ తేదీలలో రెండు దేశాల విదేశాంగ, రక్షణ మంత్రుల సమావేశం జరగనుంది. అంతర్జాతీయ రంగంలో బలాబలాలు వేగంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాజకీయ, వాణిజ్య సంబంధాలు నెరపడం అంత సులభం కాదు. ఎదుగుతున్న రాజ్యంగా భారత్ అత్యంత జాగ్రత్తగా అడుగులు వేయాలి.

# ఏజెన్సీలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

### - అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ




అనంతగిరి: మండలంలోని టోకురు గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వం విద్యార్థులు ఈ నూతన విద్య సంవత్సరానికి క్రీడలకు సంబంధించి ఆటవస్తువులు, జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలించారు. అనంతరం నాడు-నేడు పథకంలో భాగంగా పాటశాలలో నిర్మించిన స్టేజ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నవరత్నాల పథకాలే కాకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణీలకు, బాలింతలకు ఎన్నో రకాల పౌష్టికాహారాలు అందిస్తున్నారు. దీనిని సద్వినియోగం చూసుకోవాలన్నారు. రక్తహీనత నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి గర్భిణీ మహిళలకు, బాలింతలకు, కిశోరబాలికలకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల వైసిపి అధ్యక్షుడు శెట్టి ఆనంద్ గారు, వైసిపి జెడ్పీటీసీ అభ్యర్థి రేగబోయిన స్వామి గారు, ఎంపిటిసి అభ్యర్థులు ,నీలవేణి భీమల, దానియేల్,ఎంపిడీఓ నగేష్,ఈపిఆర్డివో మలేశ్వరరావు, ఐసిడిఎస్ పిఓ ఆనంద్, ఏస్ఐ సుధాకర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



కీర్తిశేషులు ద్రోణంరాజు శ్రీనివాసరావు సంస్మరణ సభ ఏర్పాటులు దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణ రావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సభకి ద్రోణంరాజు శ్రీనివాస్ రావు కుమారుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్,సి నీ దర్శకులు కోన వెంకట్,బేహరా భాస్కర్ తో పాటు, పలు వైస్సార్సీపీ నాయకులు పాల్గొని నివారులు అర్పించారు.తదుపరి వార్డ్ ప్రజలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులుకండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్, గోలగని రవీశ్వర్రావు,పల్లా రాదలక్ష్మి, సారిపిల్లి వెంకట రమణ,ఉత్తగెడ వెంకట్రావు, బులెట్ రవి ,కిలాని వెంకట అప్పారావు ,కిలాని వెంకటేష్ ,తిరుమలరావు,బీచ్ రమణ,కట్ట రాజు, బీచ్ రాజు ,మూర్తి ,కాయిత మధు, డోప్ప సూరి,టైలర్ రాజు ,సారిపిల్లి అప్పలరాజు ,పీతల సింహాచలం, ఉమ,తమినేని శ్రీను ,కాయిత మధు ,గోలగని సతీష్ ,పిల్లల గోవింద్ ,పల్లా రాజు,ముపర్తి శేఖర్ ,సాయి సంతోష్ ,వార్డ్ మహిళ కార్యకర్తలు,వార్డ్ వొలేంటర్లు,వార్డ్ సచివాలయం అధికారులు తదితరులు నాల్గొన్నారు.

# సమయం

## మానవ జీవితం

బహు అమూల్యం మానవ జీవితం
రెప్పపాటు జీవితం నీటిబుడగ సమానం
గడిచే ప్రతిరోజు మృత్యువుకు చేరువ
మన సత్కర్మలు, ధర్మాచరణే
పై జీవితానికి పునాది
మానవ సేవతో తరిస్తూ
మంచిని పెంచుతూ, సంపదలు పంచుతూ
నలుగురితో ఒక్కరిగా కలిసి మెలిసి జీవిస్తూ
శాశ్వతానందాన్ని అనుభవిస్తూ
జీవితానికి సార్థకత
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యం

...కవితా రచన
సి.ప్రతాప్

### తెదేపాకి రాజీనామా చేసిన

# జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు స్వర్ణలత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీవాసవి

### - త్వరలో వైకాపా గూటికి....?



గాజువాక : విశాఖ అర్బన్ జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు మద్దాల స్వర్ణలత, ఆమె కుమార్తె అర్బన్ జిల్లా తెదేపా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మద్దాల వెంకట కనక శ్రీవాసవి తన పదవులకు రాజీనామా చేసారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి, జిల్లా తెదేపా అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావుకు, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబుకు రాజీనామాలేఖలను అందజేసారు. గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా గెలుపుకు,పార్టీ బలోపేతానికి అహర్నిషలు పనిచేసామని, 20సం.లుగా పార్టీకి తమ సేవలను అందించామని కాని పార్టీ ఎటువంటి ప్రాధాన్యత, గుర్తింపును పార్టీ ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురై రాజీనామాలను సమర్పించనట్లు తెలిపారు. ఇంతవరకు తమసేవలు తెదేపా వినియోగించుకుందని తాము ఏవిధంగా పార్టీ బలోపేతానికి సేవలందించామన్నది అధిష్టానానికి తెలుసునని అయితే కొంత మంది లోని పెద్దలు మా ఎదుగుదలకు అడ్డుపడి మాకు ప్రాదాన్యత రాకుండా చేసారని పేర్కొన్నారు. త్వరలోనే మిడియా ద్వారా ఏపార్టీలో చేరుతామో ప్రకటిస్తామని తెలిపారు.

**వైకాపా గూటికి....?...ముహూర్తం సోమవారం...?**

పార్టీ పదవులకు రాజీనామా చేసిన తల్లి కూతురు స్వర్ణలత, శ్రీవాసవిలు వైకాపా తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్దం చేసినట్లు సమాచారం.

ఈ మేరకు 18వ తేదీ సోమవారం మహూర్తం పెట్టుకున్నట్లు, ఇప్పటికి పశ్చిమ వైకాపా కన్వీనర్ మల్లా విజయప్రసాద్‌తో సంప్రదించినట్లు తెలిసింది. మంచి వాక్ చాతుర్యం, విద్యావంతులు, నిస్వార్థపరులు పార్టీకోసం ప్రాణాలు సైతం ఇవ్వగల మంచినేతలుగా మంచి గుర్తింపుఉన్న వీరికి వైకాపా ఎలాంటి

స్థానం లభిస్తుందో చూడాలి. వీరి రాకకు పశ్చిమ వైకాపాలో కీలక వ్యక్తి పాములు కదుపుతున్నారని తెలిసింది. దీనిపై వారిని వివరణ కోరగా మీడియా ద్వారా తెలుపుతామని సమాధానం తెలిపారు.

# వైఎస్ఆర్ జలకళను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




అచ్యుతాపురం : రైతుల సంక్షేమమే ద్యేయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ జలకళను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు కోన లచ్చన్న నాయుడు అన్నారు. గురువారం మండల కార్యలయంలో వైఎస్ఆర్ జలకళపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అర్హులైన రైతులందరు వైఎస్ఆర్ జలకళ పథకంనకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

దేవాదాయ భూములు, దేవుడు మాన్యాలు సాగు చేస్తున్న రైతులకు బోర్లు వేయడంపై ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము), మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ పిన్నంరాజు వాసు తదితరులు ఉన్నారు.

# హనుమాన్ కాలనీ లో దుర్గమ్మ పందిరి పనులు ప్రారంభం

### ముఖ్య అతిథిగా వెన్నల అప్పారావు హాజరు



పరవాడ : పరవాడ మండలం వెన్నలపాలెం గ్రామం హనుమాన్ కాలనీ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు సందర్భంగా గా కరోనా మహమ్మారి తగ్గి మునుపటి రోజులు తిరిగి రావాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు హనుమాన్ యూత్ సభ్యులు ముందుగా గణపతి పూజ చేసి పందిరి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వైస్సార్ సీపీ గ్రామ ఎంపీటీసీ అభ్యర్థి వెన్నెల అప్పారావు గారు మాట్లాడుతూ గ్రామం లో దేవి నవరాత్రి ఉత్సవాలు చెయ్యటం శుభప్రదమని ఈ కార్యక్రమం లో పాల్గునంటున్న భక్తులు అందరు తప్పకుండ కోవిద్ నిబంధనలు పాటిస్తూ ప్రజలు అన్నివిధాలా జాగ్రత్తలు తీసుకుంటూ పూజాకార్యక్రమం లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో...

ఆయన సతీమణి అరుణ కుమారి మరియు రెడ్డి సత్యవేణి, పైల సత్యనారాయణ (బొబ్బిలి ), కటారి నూకరాజు, మహేష్, శ్రీను,మానవరపు ముత్యాల నాయుడు, గ్రామ ప్రజలు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### మల్లంపేటలో

# గ్లోబల్ హ్యాండ్‌వాష్‌డే కార్యక్రమం



గొలుగొండ : గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే సందర్భంగా గురువారం మండలంలోని మల్లంపేట గ్రామంలో సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు కలిసి హ్యాండ్ వాష్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ప్రజలు పాల్గొన్నారు.

# 'శ్రీప్రకాష్ సినర్జీ' పాఠశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





పెద్దాపురం : రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం అయినటువంటి అక్టోబర్ 15వ తేదీని పురస్కరించుకుని ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల ఆవరణలో ఉన్న అబ్దుల్ కలాంగారి శిలా విగ్రహానికి ముఖ్య అతిథి అయినటువంటి ప్రా? ఎస్.ఆర్.సంతానం గారు పూలమాల వేసి జోహార్లు అర్పించారు.

తదనంతరం ఆయన మాట్లాడుతూ 'మిసైల్ మేన్' గా పేరొందిన అబ్దుల్ కలాంగారు రామేశ్వరంలోని ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారని, న్యూస్ పేపర్లు ఇంటింటికి చేరవేసే వారిని ఎంతో కష్టపడి చదివి తాను అనుకున్నది సాధించారని పేర్కొన్నారు. ఆయనకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని, వారితో గడపడానికి సమయం కేటాయించేవారని, వారితో మాట్లాడుతూనే తుదిశ్వాస విడిచారని ఉద్విగ్నతకు లోనయ్యారు.

అలాంటి వ్యక్తి మన అందరకు ఆదర్శమని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా పాఠశాల అకాడమిక్ కల్చరల్ కో ఆర్డినేటర్లు కూడా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంకా పాఠశాల ఉపాధ్యాయుల, ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా పాలుపంచుకున్నారు.

# ఆశ వర్కర్లను ఇబ్బంది పెట్టకండి

### అధికారులతో సిఐటియు నాయకులు



కాకినాడ : కాకినాడ నగరంలో మురికివాడల్లో సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీఓడీటీ డా.కడలి సత్యనారాయణ తదితర సిబ్బందిని సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబి రాణి నేతృత్వంలో ఆశ వర్కర్స్ కలిసారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక సచివాలయ పరిధిలో ఒక ఆశ వర్కర్ ఉండాలని, కొన్ని చోట్ల ఇద్దరు ఉన్నారని ,అలాంటి వారు వేరొక చోటికి మారాలని అధికారులు సూచించారు. దీనిపై బేబిరాణి మాట్లాడుతూ కాకినాడ నగరంలో 100 సచివాలయాలు ఉన్నాయని, ఆశ వర్కర్స్ 71 మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు.2వేల జనాభాకు ఒక ఆశ వర్కర్ పని చేయాలనే నిబంధన ఉన్నా సుమారు 5వేల జనాభాకు కూడా ఒకరు పని చేస్తున్నారని పేర్కొన్నారు. 2000 జనాభా కు పైగా సేవలు చేస్తే మరొక ఆశ వర్కర్ కావాలి కదా అంటే అటువంటి పరిస్థితి ని ప్రభుత్వానికి తెలియచేస్తామన్నారు. ఆశ వర్కర్స్ నివాస ప్రాంతాలకు మ్యూచువల్ గా మార్పులు చేసుకుని చెబితే ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. జనాభా ఎక్కువగా పని వత్తిడి ఉన్న ప్రాంతాల్లో ఇద్దరు ఆశ వర్కర్స్‌ను కొనసాగించాలని బేబి రాణి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, పాప, కృప, సత్యాదేవి, సుజాత, తులసి, లక్ష్మి, భారతి, సత్య, భవానీ, వేణు లతో పాటు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది మణి కుమారి, దీవెన కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సేవలు అభినందనీయం

## అర్వో ప్లాంట్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే




పరవాడ : పరవాడ మండలం లో రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం, వాడచీపురుపల్లి పంచాయతీ వెంకటాపురం లో ఎన్టీపిసి సియస్ అర్ నిధులతో తో నిర్మించిన అర్వో ' ప్లాంట్ లను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించారు. తదనంతరం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన జగనన్న విద్యాకానుక రెండో విడత లో పాల్గొని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ప్రారంభించి మూడు జాతలు బట్టలు,స్కూల్ బ్యాగ్, షూస్, టై , నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పిల్లలకు అందించారు. తదనంతరం పరవాడ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఎన్టీపీసీ సేవలును కొనియాడారు.పేద పిల్లలు కూడా పెద్ద చదువులు చదవాలి అని అన్నారు. విద్యార్థులు పాతికేళ్లు కష్టపడితే జీవితాంతం సంతోషంగా ఉండవచ్చని చెప్పారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి రాగానే పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. వారు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని, పిల్లల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమైనదని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పేద పిల్లల చదువు కోసం ఎక్కడా రాజీపడకుండా ఎన్నో పథకాలు అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఏనాడు పేద పిల్లల గురించి ఆలోచించిన దాఖలు లేవు అని ఎమ్మెల్యే అదీప్ రాజ్ గారు అన్నారు.గత ప్రభుత్వం లాగా సాధ్యంకాని సంక్షేమ పథకాలు అమలు చేస్తానని, నమ్మించి మోసం చేయలేదని, చెప్పింది చెప్పినట్లుగానే ఒక క్యాలెండర్ రూపంలో అమలు చేస్తూ భావితరాల భవిష్యత్ కోసం అమలు చేస్తూ పోతున్నారని అది జగన్మోహన్ రెడ్డి గారికి ఒక్కరికే సాధ్యం అని అన్నారు. పేదరికం చదువుకు అడ్డు రాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, ఫీజురియం బర్స్మెంట్, సంపూర్ణపోషణ, కంటి వెలుగు, మన బడి నాడు-నేడు, గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం, విద్యా దీవెన, వసతి దీవెన, ఇప్పుడు జగనన్న విద్యా కానుక వంటి పథకాలు ప్రవేశపెట్టారని, ఇవన్నీ చూస్తూ ఉంటే పేద పిల్లలపైన ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తూ ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న దాదాపు 43 లక్షల మంది విద్యార్థులకు రూ 650 కోట్ల ఖర్చుతో ఈ పథకాన్ని జగనన్న ప్రారంభించారని తెలియజేశారు. చిన్నారులను బడికి ఆకర్షించేలా వైయస్సార్ ప్రీ ప్రైమరీ స్కూళ్లను తీర్చిదిద్దుతున్నారని, బడి అంటే భయం పోగొట్టేలా చేస్తున్నారని చెప్పారు. అలాగే జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, పిల్లలందరికీ పుష్టికరమైన ఆహారం అందాలని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ గురించి వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆటస్థలము, జూనియర్ కాలేజ్ కావాలని కోరారు. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పిటిసి అభ్యర్థి పి.ఎస్ రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పల నాయుడు , పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, మండల యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్, కోన రామారావు, బంధం నాగేష్, పల్లా గోవింద్, కావలి వాసు, కావలి అప్పల రాజు ,బూసఅప్పలరాజు, పెద్దింటి తాతజి, వెన్నెల సన్యాసిరావు, పైల హరీశ్, బొద్దపు చిన్నారావు, అరిజిల్లి రవి, సురాడ మసేను, బండారు రాజ్ శేఖర్, గొర్లి గోపి ,ప్రభుత్వ అధికారులు,ఎమ్ ఇ ఒ సునీత, ఎమ్ పి డిఒ కరుణ కుమారి, ఇఒఅర్ డిపద్మజ, అర్ డబ్ల్యూయస్ ఏఇ షణ్ముఖ, ఎన్టీపిసిహేచ్ అర్ డిజిఎమ్ హనుమాన్ ప్రసాద్, హెచ్ అర్ ఏజిఎమ్ ప్రేమ్ చంద్, ఎన్టీపిసి సియస్ అర్ డిజిఎమ్ అనంత్ జగన్నాథ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# 27వవార్డులో స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు సంతాపసభ కార్యక్రమం

## శ్రీ వాస్తవ చేతులమీదుగా 400మందికి అన్నదానం, మహిళలకు చీరలు పంపిణీ



విశాఖపట్నం : దక్షిణ నియో జక వర్గం 27వ వార్డు స్థానిక భగత్‌సింగ్ కోలనీ లో స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస రావు సంతాప సభ కార్యక్రమం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్.భవాని శంకర్ ఆధ్వర్యం లో జరిగినది. ముందుగా శ్రీనివాసరావు చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి శ్రద్ధంజలి ఘటించటం జరిగింది.

తరువాత 400ల మందికి అన్న దానం. మరియు ద్రోణం రాజు శ్రీనివాస రావు కుమారుడు శ్రీవాస్తవ చేతులు మీద గా మహిళలకు చీరల పంపిణీ చేశారు. పై కార్యక్రమం లో స్థానిక భగత్ సింగ్ కోలనీ ప్రెసిడెంట్ కోరాడ సూరిబాబు సెక్రటరీ మూగి సాంబమూర్తి, మాజీ కార్పొరేటర్ భర్త కల్లేపల్లి రాజు, బి.వై.రెడ్డి, చిరంజీవి చుక్కా యాదగిరి రెడ్డి..శ్రీనివాస రెడ్డి..గోవింద రెడ్డి.. యువజన సంఘం అధ్యక్షులు కోరాడ..జనార్ధన్...గార.అప్పారావు, ద్రోణంరాజు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3నకు చట్టబద్ధత కల్పించాలి

## సాధనకమిటీ సభ్యులు,డి, గంగరాజు, రామకృష్ణ



అనంతగిరి : అనంతగిరి మండలం అనంతగిరి సచివాలయ కేంద్రంలో జీ ఓ నెంబర్ 3, సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు డి. గంగరాజు. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీ ఓ నెంబర్ 3 ను చట్ట బద్దత కల్పించాలని ప్రభుత్వాలు ప్రజా సంఘాలు గిరిజనసంఘం, సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లీడర్లను నియమించి ప్రజల తరపున వాదించలని గిరిజనులకు 100 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని నాన్ షెడ్యూల్డ పంచాయతీలను షెడ్యూల్డ్ ఏరియాలో కలపాలని తదితర డిమాండ్లతో సచివాలయ కేంద్రంలో ఆందోళన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది..ఈ కార్యక్రమంలో...

జీ ఓ నెంబర్ 3 సాధన కమిటీ సభ్యులు నందుల. మోస్య. సాగర. రాజు. కమిడి. రవికుమార్. మహేష్. చంద్రశేఖర్ దండుసేన. రామనాయుడు. ప్రదాని. మద్దు. దండుసేన. ధనేశ్వరావు. అప్పన్న. కృప డి. రవణమ్మ. దారగంగమ్మ. వంతల. సురేష్ వర్మ. కొర్రా. అప్పన్న సాధన కమిటీ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వరి లో తెగుళ్ళు పై రైతులకు అవగాహన



దేవరాపల్లి : ప్రస్తుత సీజన్లో వరిలో వచ్చే తెగుళ్లు పై కనీస అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ ఎ డి ఎ జే. ప్రసాద్ అన్నారు. గురువారం మండల వ్యవసాయ అధికారిణి వివి సృజన ఆధ్వర్యంలో ఎమ్. అలమండ లో పరిసర ప్రాంతాలోని వరి పొలాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి లో వచ్చే తెగుళ్లు నివారించేందుకు ఏ చర్యలను పాటించాలి అన్న విషయాలపై ఎమ్. అలమండ ఆర్ బి కే పరిధిలో ఉన్న సిబ్బందికి సూచించారు అలాగే చెరుకు లో వచ్చు తెగుళ్లు వాటి సంరక్షణ మొదలగు అంశాలపై క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి వారికి అవగా హన కలుగజేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, వివిఎ కే. జనార్ధన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గజపతినగరంలో ఘనంగా పసరమ్మ పండుగ


రామాలయం వద్ద ఊరేగింపుగా బయల్దేరిన మహిళలు

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో పసర అమ్మ పండుగను గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు రామాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి పుట్టిన రోజులు చేరుకొని పసుపు కుంకుమలు, చీర, సారెలు, ధూప దీప నైవేద్యాలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడాలి - ఎస్ఐ సింహాచలం

దేవరాపల్లి : మండలంలోని ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు ముందుండాలని స్థానిక ఎస్ ఐ పి. సింహాచలం అన్నారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన మండలంలోని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, నాటుసారా, అక్రమ మద్యం అమ్మకాలు నియంత్రించేందుకు పోలీసులకు సహకరిం చాలన్నారు.

అనంతరం ఎస్ ఐ సింహాచలం ను మహిళా సంరక్షణ కార్యదర్శులు పుష్పగుచ్ఛము అందించి అభినందనలు తెలిపారు.

### ఇంటింటి కుళాయిలు, ఆర్అండ్‌బి రహదారి నిర్మాణాలకు

# నిధులు మంజూరు పై వైసీపీ నాయకులు హర్షం

## - మాటల మనిషి కాదు, చేతల మనిషి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ


ఎమ్మెల్యే ధర్మశ్రీ కి సామూహికంగా కృతజ్ఞతలు తెలుపుతున్న వైసీపీ నాయకులు

చోడవరం : చోడవరం నియోజకవర్గంలో పాదయాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటి కుళాయిలకు 104 కోట్లు, ఆర్ అండ్ బి రహదారుల విస్తరణకు 111 కోట్లు ప్రభుత్వం నుండి మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి వైసిపి నాయకులు గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చోడవరం వైసీపీ కార్యాలయంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్ల నర్సింగ్ రావు, పార్టీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, చందు రాంబాబు, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలోని ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఇంటింటి కొళా యిలు, రహదారి నిర్మాణ పనులకు అత్యధిక నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కృషి మరువలేనిదని కొనియాడారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ మాటలు మనిషి కాదని, వందలాది రూపాయలు నిధులు మంజూరు చేయించి చేతల్లో చూపించా రన్నారు. కష్టాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కాకుండా కార్మికుల వేతనాలు, అలాగే పెండింగ్లో ఉన్న చెరకు బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ కి పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వైసిపి టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, శ్రీకాంత్ ఓరుగంటి నెహ్రు, సూరి శెట్టి నాగ దుర్గ గోవిందా, వి ప్రకాష్, వాణి ప్రెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఈసిఎస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గుడివాడ



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ గురువారం కశింకోట ఆర్ఈసిఎస్‌ను సందర్శించారు. రైతులకు మీటర్ల ఏర్పాటుపై చర్చించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం పోస్టర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 30 ఏళ్లపాటు ఉచిత విద్యుత్‌కు డోకా లేకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పదివేల మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడుతున్నామన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల్ కాలిపోకుండా ఉండాలన్నారు. సబ్ స్టేషన్లపై దృష్టి సారించామన్నారు. లో ఓల్టేజీ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీటర్లు పెట్టేందుకు రైతులు సహకరించాలని కోరారు. నాణ్యమైన కరెంట్ అందిం చేందుకు మీటర్లు దోహదపడ తాయన్నారు.

ఒక్కపైసా కూడా రైతు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ ఏడాది 8400 కోట్లు ఖర్చు చేసి 12 వేల యూనిట్లు పై బడి విద్యుత్ రైతుల కొరకు కొనుగోలు చేసి, 18లక్షల వ్యవసాయ వినియోగ దారులకు ప్రబుత్వ ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో బుల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీను, ఏపిడిసిఎల్‌డిఈ సత్యనారాయణ, ఆర్ఈసిఎస్ ఎండీ రామకృష్ణ రాజు, పీఈ ప్రసాద్, గొర్ల సూరి బాబు, గున్నాయి నాయుడు, అప్పారావు, బిశెట్టి జగన్, మలసాల కిషోర్ , రైతులు, ఆర్ఈసిఎస్ సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెయిన్‌రోడ్ లోని వేములవారి సెంటర్ రోడ్డు నిర్మించండి

## సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



పెద్దాపురం : పెద్దాపురం పట్టణం మెయిన్ రోడ్ లోని వేములవారి సెంటర్ నుండి వెంకటేశ్వరస్వామి గుడి వరకూ రోడ్డును తక్షణం నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బ్యానర్ లు కట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నీల పాల సూరిబాబు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగిందని అప్పుడు రోడ్డుకు కొంత నిధులు కేటాయించారని కానీ ఇప్పటికి రోడ్డు నిర్మించకపోవడం దుర్మార్గమని అన్నారు. కోర్టులో యజమానులు కేసులు వేస్తున్నారని అదికారులు చెబుతున్నారని, వారికి నష్టపరిహారం ఇవ్వకుండా దాటవేసే దోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మించకపోతే సిపిఎం ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు కూనిరెడ్డి అప్పన్న, సిరపురపు శ్రీవివాస్, డి.సత్య నారాయణ, ఎన్.నరసింహమూర్తి, గడిగట్ల సత్తిబాబు, సిహెచ్. సత్యనారాయణ, బాబురావు, నెక్కల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన సిఐ భాస్కర్



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం నిదానం దొడ్ల వెలసిన న కామాక్షి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసారు. గురువారంఈ ,సిసి కెమెరాలు పట్టణ సి ఎ. లంక భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని దేవాలయాలు వాణిజ్య సముదాయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కెమెరాల వలన దొంగతనాలు గుర్తించవచ్చన్నారు. ముందుగా కామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమీటీ సభ్యులు కోటిపల్లిజేజుబాబు, కడియం శివాజీ రవికుమార్, జుత్తిక పెద్దిరాజు, మండూరు సత్యనారాయణ, గంగలపుట్టి బాగ్యలక్ష్మి ఆయనకు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో స్దానికులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీలో పూడికలు తీయాలి



అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీలు

కొయ్యూరు : కొయ్యూరు మండలం ఆర్.కొత్తూరులో డ్రైనేజీల్లో పూడికలు తీయాలని సిపిఎం మండల నాయకులు యామల అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి కష్టాలు ఎక్కువయ్యాయన్నారు.

కుళాయిల పైపులు అమర్చకపోవడంతో 10 రజులుగా 50 కుటుంబాలకు మంచినీటి సరఫరా కాలేదన్నారు. చేతి పంపులు కూడా పని చేయడంలేదు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా స్పందించ లేదన్నారు. ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ప్రసాదమునకు హైదరాబాదు కు చెందిన డి.జయభారత రెడ్డి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఆగష్టు13వ తేదీన జయభరతరెడ్డి పద్మజ ల పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

# మనబడి నాడు నేడు పనులపై అసంతృప్తి

## ఐటీడీఏ పి.ఓ డా.వెంకటేశ్వర్ ఆగ్రహం



అనంతగిరి : మండల కేంద్రంలోవున్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల -1ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ సలిజామల గురువారం ఆకస్మిక తనిఖీ చేసి మనబడి నాడు నేడు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.రూ.42 లక్షలు ఖర్చు చేసి పనులు పూర్తి స్థాయిలో జరగలేదని హెచ్ ఎం జి.మల్లీశ్వరి, ఏటీ డబ్ల్యూ ఓ వైకుంఠరావు, ఏ ఈ ఈ ఎన్.అప్పలనాయుడు కు షోకాజ్ నోటీస్ జారీచేశారు.వంటగది, డార్మెంట్రీ, వాటర్ లీకేజీ జరుగుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎలా పడుకుంటారని ప్రశ్నించారు. ఏజెన్సీ90 పాఠశాలలు తనిఖీ చేసాను, అనంతగిరి పాఠశాల అధ్వాన్నంగా ఉందన్నారు.అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ఆర్ ఓ ఎఫ్ ఆర్ పనులు పరిశీలించారు.వి.ఆర్ వోల పనితీరుపై ఆరా తీశారు. డి ఎల్ సి 3 సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ మురళి, తహసీల్దార్ ఎం వివి ప్రసాద్, ఎంపిడివో నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలి



నాతవరం : అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని నాతవరం ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు అన్నారు. గురువారం గ్లోబల్ హ్యాండ్‌వాష్‌డే సందర్భంగా నాతవరం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, సిబ్బంది హ్యాండ్‌వాష్ చేశారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో అందరూ తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు.

# అమర్‌ని కలిసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు



అనకాపల్లి : దసరా నవ రాత్రులు నిర్వహణపై నిర్వాహకులతో అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ భేటీ అయ్యారు. మిందిలోని ఆయన నివాసంలో అనకాపల్లి శతకంపట్టు కనకదుర్గమ్మ ఆలయ నిర్వాహకులు కలిసారు. ఈసందర్భంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న తీరును ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

అమర్ నాధ్ మాట్లాడుతూ కోవిడ్ నిబంధలకు అనుగుణంగా ఉత్సవాలు నిర్వహించాలని ఊరేగింపులు వంటివి నిర్వహించ వద్దని, సూచించారు. తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, ఆళ్ల నాగేశ్వరరావు, కాండ్రేగుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నేల కూలిన పూరి గుడిసె



కంచరపాలెం : నగరంలో మూడు రోజుల పాటు కురుస్తున్న కుండ పూత వర్షాలకు జీవీఎంసీ 88 వ వార్డు పరిది సత్తివాణి పాలెం వద్ద గురువారం పూరి గుడిసె నేలమట్టమైంది. దింతో ఇంట్లో నివసిస్తున్నా వారు బయటకి పరుగుతీశారు.విషయం తెలుసుకున్న సత్తివాణి పాలెం సచివాలయం అడ్మిన్ డి.సందీప్ కుమార్ అక్కడికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. పూరి గుడిసె నివాసముంటున్న వారిని సమీప ప్రాంతానికి తరలించారు. అయితే పూరి గుడిసె నివాసముంటున్న వారు పేద వారు కావటంతో విషయన్ని తహశీల్ధార్ దృష్టికి తీసుకుని వెళ్తామని సచివాలయం సిబ్బంది పెర్కొన్నారు.

కార్యక్రమంలో వాలంటరీలు ఒ .పవన్ కుమార్, యు .లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ



అచ్యుతాపురం : మానసిక దివ్యాంగ విద్యార్థులకు ఉపకర ణాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఎంపీడీఓ మహేష్ అన్నారు. గురువారం స్థానిక భవిత కేంద్రంలో మై హోమ్ సంస్థ ఆర్థిక సహాయంతో గురుదేవ్ ఛారిటిబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 22 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు ఎంపీడీఓ చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోనా లచ్చన్న నాయుడు (బుజ్జి), పిన్నంరాజు వాసు, మై హోమ్ సంస్థ ప్రతినిధిలు డి వెంకటరావు, సిఎస్ఒ రాజు, ట్రస్ట్ సభ్యులు, రిసోర్స్ పర్సన్ జగదాంబ తదితరులు ఉన్నారు.

# చెరువులో మునిగి పశువుల కాపరి మృతి



మృతి చెందిన నూకరాజు

ఫొటోరైటప్: నాతవరం-1.నాతవరం : మండలంలో ఎం.బెన్నవరం పంచాయతీ పరిధిలో రామరాజుచెరువులో పశువుల కాపరి మునిగి మృతి చెందాడు. బుధవారం మధ్యాహ్నం నర్సీపట్నం మండలం మెట్టపాలెం గ్రామానికి చెందిన కూండ్రపు నూకరాజు(45) గేదెలను మేపడానికి తీసుకువచ్చారు. అయితే రామరాజుచెరువులో గేదెలు దిగిపోతున్నాయనే ఉద్దేశ్యంతో చెరువులో దిగాడు. దీంతో చెరువు ఊబిలో చిక్కుకొని మృతి చెందాడు. గేదెలు ఇంటికి వచ్చినప్పటికీ నూకరాజు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.

దీంతో నర్సీపట్నం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం వచ్చి చెరువులో గాలించి మృతదేహాన్ని వెలికితీశారు.

మృతుడు కుమారుడు కనకరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుక

దేవరాపల్లి : ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని మండల సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక అధ్యక్షుడు కె.వి.రమణ అధ్వర్యంలో దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా అర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు.

# భారీ వర్షాలకు నీటమునిగిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప



పెద్దాపురం : పెద్దాపురం రూరల్ మండలం వడ్లమూరు మరియు జి.రాగంపేట గ్రామాల్లో గురువారం ఏలేరు ప్రాజెక్టు నీటిని విడుదల చేయడం మరియు తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నీటమునిగిన పంట పొలాలను పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. రైతులకు జరిగిన అపార నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శాసనసభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), జి.రాగంపేట గ్రామ కమీటి అధ్యక్షుడు దూసర్లపూడి యేసుబాబు, తెదేపా నాయకులు దేవళ్ల వర ప్రసాద్(బోస్), చల్లా ఉపేంద్ర, పాలచర్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు అర్జున్‌కు ఎస్పీ అభినందనలు



కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ముంపునకు గురైన తిరుమలేశ సిరమిక్స్ ఫ్యాక్టరీలో వరద నీటిలో చిక్కుకున్న 11మందిని కాపాడిన హోంగార్డు ఆర్.విజయకృష్ణ అర్జున్ పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. జగ్గంపేట ఎన్‌హెచ్ -16పై రోడ్ సేఫ్టీ వెహికిల్ డ్రైవరుగా పనిచేస్తున్న ఆర్. విజయకృష్ణ అర్జున్ జగ్గంపేట ఎస్సై టి.రామకృష్ణ ప్రోత్సాహంతో బుధవారం వరద నీటి నుంచి 11మందిని కాపాడి సురక్షితంగా బయటకు తీసుకొని వచ్చిన విషయం తెలిసిందే.తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి గురువారం ఉదయం అర్జున్‌ను ప్రోత్సహించి సహకరించిన జగ్గంపేట ఎస్సై, ఇతర సిబ్బందిని జిల్లా పోలీసు కార్యాలయలో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. హోంగార్డు అర్జునుకు 2వేల నగదు రివార్డు అందజేసారు.అదే విధంగా ఆ సమయంలో పోలవరం కాలువ వరద నీళ్లు నేషనల్ హైవే పైకి వచ్చి విశాఖపట్నం వైపు వెళ్లే రాకపోకలు స్తంభించడంతో రాత్రి సమయంలో చిమ్మ చీకటిలో విధులు నిర్వర్తించి ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన జగ్గంపేట పోలీసు స్టేషన్‌కు చెందిన రెస్క్యూ టీమ్ ఇంచార్జి ఎస్సై టి.రామకృష్ణ, ఏ ఎస్సై బి.సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు, హోం గార్డులు సత్తి సోమరాజు, టి.నాగ వెంకట శివరామకృష్ణలకు కూడా ప్రశంసా పత్రాలను అందజేసారు .ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పీ కె.కుమార్,ఎస్బీ డిఎస్పీ ఎమ్.అంబికా ప్రసాద్ ,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఎన్.రజనీ కుమార్ పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ జయంతి



భీమునిపట్నం: మాజీ రాష్ట్రపతి డాక్టర్. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు గంటానూకరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముందుగా ఆయన స్థానిక జూనియర్ కళాశాలలో ఉన్న కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తనీ అన్నారు.తమిళనాడు లో ఉన్న రామేశ్వరంలో సామాన్య కుటుంబం లో పుట్టిన ఆయన ఎన్నో శిఖరాలను అవలీలగా అందుకున్న వ్యక్తనీ చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మారోజు సత్యవరప్రసాద్, జె.మురళి, మారోజు సంజీవరావు,కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు,సంకుభుక్త జోగారావు, కె.ఎస్.ఆర్ కృష్ణా రావు ,కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్,గండుబోయిన పోలిరాజు, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా హుద్‌హుద్ గృహాల మోసం కేసు దర్యాప్తు....?

## - పోలీసుల అదుపులో 'ఖాన్‌గ్యాంగ్'తో పాటు మాజీ ఎమ్మెల్యే పల్లా అనుచరుడు.....!

## - ప్రధాన సూత్రదారి కిరణ్‌యాదవ్....?

## - కేసును సీరియస్‌గా తీసుకున్న గాజువాక పోలీసులు









| A.P. STATE HOUSING CORPORATION LTD., VISAKHAPATNAM | | | |
|---|---|---|---|
| REMITTANCE OF BENEFICIARY CONTRIBUTION AMOUNT NTR SPECIAL HOUSING PROGRAMME FOR HUD HUD CYCLONE VICTIMS | | | |
| Account No. 10561110000 3004 | Date: 11/11/2019 | | |
| Andhra Bank, A.U. Campus, Siripuram, Visakhapatnam. | | | |
| In Favour of : Executive Engineer, (CD) APSHCL, Visakhapatnam | | | |
| Name of the Allottee | THOTA ADITYA | | |
| Aadhar No. | 4822 3140 8518 | | |
| Name of the Layout | AGANAMPUDI 155 | | |
| Block No. | 2 | | |
| Flat No. | SF-3 | | |
| Remittance | PARTICULARS | AMOUNT Rs. | Ps |
| 2000 x | | | |
| 500 x 20 | | 10,000 | |
| 200 x | | | |
| 100 x | | | |
| 50 x | | | |
| 20 x | | | |
| 10 x | | | |
| Change | | | |
| | TOTAL : | 10,000 | |
| (Rupees Ten thousand only) | | | |
| Place : Gajuwaka | | | |
| Date : 11/11/2019 | Signature of Depositor | | |
| For Bankers use | | | |
| Cashier | Officer / Manager | | |

గాజువాక క్రైం : అర్హులకు చెందవలసిన హుద్ హుద్ గృహాలను నకిలీ పత్రాలతో పక్కదారి పట్టించి లక్షలు నొక్కేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖాన్ గ్యాంగ్‌తో పాటు పచ్చపార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పల్లా అనుచరుడు కిరణ్‌యాదవ్‌ను పోలీసుల విచారిస్తున్నట్లు తెలిసింది. బాధితుడు తోట ఆదిత్య ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెం.995/2020లో ఐపిసి సెక్షన్ 420,468, 471లతో పాటు ఆర్/డబ్యూ 34గా నమోదు చేసిన పోలీసులు కేసును సవాల్ గా తీసుకొని ముమ్మరంగా దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఇప్పటికే బాధితుల ఫిర్యాదుమేరకు మహ్మద్ ఆమీద్ ఖాన్‌తో పాటు తన కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించగా బుధవారం మరో నిందుతుడు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అనుచరుడు కిరణ్‌యాదవ్‌ను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వార్త గాజువాకలో గుప్పుమంది. గత ప్రభుత్వం హాయాంలో మాజీ ఎమ్మెల్యే పల్లా అనుచరుడుగా ఒక వెలుగు వెలిగిన కిరణ్ చేసిన అక్రమాలు, అవినీతిపై ఫిర్యాదులు అందడంతో ఖాకీలు సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది. గాజువాక సీతానగరానికి చెందిన కోట ఆదిత్య హుద్ హుద్ ఇల్లకోసం 66లక్షల మేర 66మంది నుంచి వసూలు చేసి ఖాన్ గ్యాంగ్‌కు ఇవ్వగా హుద్‌హుద్ ఇళ్ళు ఇప్పిస్తానని నకిలీ మంజూరు పత్రాలతో మహ్మద్ అమీద్‌ఖాన్ తనను, తన బంధువులను మోసగించారని గతనెల 27వ తేదీన గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే కేసు నమోదు చేసిన నిందుతులు పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేసును నీరు గారుస్తున్నారనే ఆరోపణలతో కూడిన విషయం మీడియాలో రాగా గాజువాక పోలీ సులు కేసును సీరియస్‌గా తీసు కున్నారు.

దీంతో నిందుతులను అదుపు లోనికి తీసుకొని విచారిస్తున్నాట్లు తెలిసింది. ఇప్పటికే గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఒక కేసులో ఏఎస్ఐ రూ.5000 లంచం తీసు కుంటూ ఏసీబీకి పట్టుబడి కటకటాల పాలైన సంఘటనతో స్టేషన్ పురవు కాస్త మసకబారింది. ఈ నేపద్యంలో గత సిఐ సూరినాయుడు బదిలీ కావడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మల్లేశ్వరరావు దర్యాప్తును చేపట్టారు. ఈ కేసును ఏలాగైన చేధించాలనే కోణంలో అత్యంత గోప్యంగా నిందుతులనుంచి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. మహ్మద్ ఆమీద్‌ఖాన్ పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కిరణ్‌యాదవ్‌ను అదుపులోనికి తీసుకున్నారు. ఈ కేసులో మరో నలుగురు పాత్ర ఉన్నట్లు పోలీసులకు వివరించడంతో మిగిలిన వారిని అదుపులోనికి తీసుకొని విచారించేందుకు పోలీసులు రంగం సిద్దం చేసినట్లు తెలిసింది. మరో రెండు రోజులలో కేసు కొలిక్కి వచ్చేఅవకాశం ఉంది. ఖాన్ గ్యాంగ్ అమాయక ప్రజలను నమ్మించి అగనంపూడిలో గత ప్రభుత్వ హాయాంలో నిర్మించిన ఎన్టీఆర్ స్పెషల్ హౌసింగ్ ప్రోగ్రామ్ ఫర్ హుద్‌హుద్ విక్టిమ్స్ ఇండ్లను ఇప్పిస్తామని ఒక్కొక్క ఇంటికి లక్షరుపాయలు చొప్పున వసూల్ చేశారు. అయితే 2019 నుంచి ఇప్పటి వరకు ఇల్లు మంజూరు కాకపోవడంతో నిలదీసిన బాధితులు నకిలీ పత్రాలు సృష్టించి మోసానికి ఒడిగట్టారు.

దీంతో కోట ఆదిత్య సెప్టెంబర్ 27వ తేదీన గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సుమారు 66లక్షల సొమ్మును 66మందివద్ద వసూలు చేసి చెల్లించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

అయితే ఈ కేసులో ప్రధాన సూత్రదారి తెదేపా మాజీ ఎమ్మెల్యే అనుచరుడు కావడంతో గాజువాకలో సంచలనం రేగింది. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సిఫార్సుతో సుమారు నాలుగువందల ఇల్లు పక్కదారి పట్టాయనే ఆరోపణల నేపద్యంలో కిరణ్‌ను విచారిస్తున్నట్లు భోగట్టా. ఇంతటి భారీ మోసం కేసులో ఉన్నవారిలో కొంతమంది గతంలో మధీనాబాగ్‌లో 19.7.2017లో జె.ఎఎన్ ఎన్‌యుఆర్ఎం గృహాల కేటాయింపులో నిందుతులుగా ఉన్నట్లు సమాచారం. అప్పుడు పచ్చపార్టీ ఎమ్మెల్యే కొమ్ముకాసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో అప్పటి యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో 200/2017తో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఈ కేసులో ఏపీడీ మోహన్‌రావుతోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు రాజకీయ ఒత్తిడితో కొంతమందిని విడిచిపెట్టారు. ఇప్పుడు అదే తరహాలో మరోమోసం వెలుగులోకి రావడంతో పోలీసులు సీరియస్‌గా వ్యవహరిస్తున్నారు.

ఎక్కడ అవినీతి, అక్రమాలు జరిగినా ప్రభుత్వానికి చెందిన భూములుగాని, ఇల్లుగాని, ప్రభుత్వ పథకాల సొమ్ములుగాని పక్కదారి పట్టినట్లు ఫిర్యాదులు వస్తే ఎంతటివారినైనా ఉపేక్షించవద్దుఅనే ఆదేశాలు ప్రస్తుత వైకాపా ప్రభుత్వం జారీ చేయడంతోపాటు గత ప్రభుత్వ హయాంలో గత నాయకులు, ప్రజా ప్రతినిధులు చేసిన కార్యక్రమాలపై ఒక కంట కనిపెట్టేవిధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేకు స్పష్టమైన ఆదేశాలుఉన్నాయి.

అయితే గాజువాకలో ప్రభుత్వానికి చెందిన హుద్ హుద్ ఇళ్ళ మోసం కేసుపై ఎమ్మెల్యే ఏ విధంగా స్పందిస్తారో, బాధితులకు న్యాయం చేయడంలో ఏవిధంగా పోలీసులకు సహకరిస్తారో వేచి చూడాల్సిందే.

# నాటు సారా పట్టివేత

## - 800 లీటర్ల నాటుసారా బెల్లపు పులుసు ధ్వంసం

## - స్పెషల్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాలతో

## గాజువాక ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నాటుసారా పట్టివేత





పరవాడ : పరవాడ మండలంలో గల వాడ చీపురుపల్లి, దిబ్బవాని పాలెం, తిక్కవానిపాలెం గ్రామాల్లో 800 లీటర్ల నాటుసారా పట్టివేత స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్, అర్బన్ ఎడిషనల్ ఎస్పి అజిత వేజెండ్ల ఆదేశాలతో గాజువాక ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో 800 లీటర్లు నాటు సారా బెల్లపు ఊట ను ధ్వంసం చేశారు. అలాగే 5 లీటర్ల నాటుసారాను స్వాధీనపరుచుకున్నారు.ఈ దాడుల్లో భీమిలి ఎక్సైజ్ పోలీసులు, గాజువాక ఎక్సైజ్ సిబ్బంది, విశాఖపట్నం అర్బన్ లో గల 1,2,3,4 అర్బన్ లో ఉన్న ఎక్సైజ్ సిబ్బంది ఈ దాడు లో పాల్గొన్నారు. అలాగే తిక్కవానిపాలెం, ముత్యాలమ్మ పాలెం, వి ఏ ఓ వాలంటరీ సిబ్బం ది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో

# గృహ ఋణములు మరియు వాహన ఋణములు ప్రారంభం



విశాఖపట్నం : ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గృహ ఋణములు మరియు వాహన ఋణములను రిటైల్ మరియు ఎంఎస్ఎంఇ ప్రాసెసింగ్ సెంటర్ (ఆర్ఎంపీసీ) వద్ద ప్రారంభించారు. విశాఖపట్నం,ఎంవీపీ కాలనీ, డబుల్ రోడ్డు ఇండియన్ బ్యాంక్, ఇండియాలో 7వ అతి పెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ను రిటైల్ ఎంఎస్ఎంఇ ఋణము లను ప్రాసెసింగ్ చేయుటకు రిటైల్ ఎంఎస్ఎంఇ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రారంభించినది.

ఆర్ఎంపీసీ అన్నిరకాల హెరీమ్ లోన్స్, వెహికల్ లోన్స్ మార్టిగేజ్ లోన్స్, అన్నిరకాల ప్రతిపాదనలను అనగా రు. 10లక్షలు పైబడిన లోన్స్ ను సులభతరంగా మరియు త్వరితగతిన సెంట్రల్ ప్రాసెసింగ్ చేయుచున్నది. ఎంవీపీ కాలనీ బ్రాంచి వారు 4 జిల్లాల శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు తూర్పు గోదావరి అన్ని బ్రాంచీల ఋణములను మంజూరు యుటకు పనిచేయుచున్నది. ప్రస్తుతం ఇండియన్ బ్యాంక్ పండుగల సందర్భంగా ది. 01.10.2020 నుండి 31.01.2021 కాలపరిమితితో ఆకర్షణీయమైన వడ్డీరేటు మరియు కన్సెషన్ ప్రాసెసింగ్ చార్జీలతో సంబరాలు నిర్వహిస్తున్నది.

ఇప్పుడు ఖాతాదారులు 6.05% అతి తక్కువ వడ్డీ రేటులో హెరీమ్ లోన్స్ పొందుటకు మరియు ప్రాసెసింగ్ చార్జీలు 50% కన్సెషన్ తో సదుపాయాన్ని ఉపయోగించకొనగలరు. ఇండియన్ బ్యాంక్, మార్కెటింగ్ స్ట్రాటజీ లో భాగంగా, ప్రతి 15రోజులకు స్పెషల్ రిటైల్ ఎంఎస్ఎంఇ లోన్ క్యాంపెయిన్ సంబరాలు నిర్వహిస్తున్నది. బ్యాంక్ అధికారులు అనేక సెగ్మెంట్ లోని ఖాతాదారులను అందుబాటులోకి తెచ్చినారు.

అందులో 42 మంది ఖాతాదారులకు వ్యక్తులకు రు. 11.78కోట్లు ది. 15. 10.2020 న శ్రీ రామ్ కుమార్ దాస్, డిప్యూటీ జోనల్ మేనేజర్ సందీప్ పట్నాయక్ మరియు హెడ్ సాయిప్రసాద్‌ల సమక్షంలో మంజూరు చేసిన ఋణాలను ఇవ్వడం జరిగింది.

# ఆసెట్‌కు 83.82 శాతం హాజరు

## ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్ ప్రవేశ పరీక్షకు 83.82 శాతం హాజరు నమోదయ్యిందని ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు.

ఆరేళ్ల సమీకృద ఇంజనీరింగ్ కోర్సుకు 65.95 శాతం హాజరు నమోదయిందన్నారు. ఆసెట్ పరీక్షకు 17568 మంది దరఖాస్తు చేయగా 14727 మంది హాజరయ్యారని, ఆఈట్‌కు 1909 మంది దరఖాస్తు చేయగా 1259 మంది హాజరయ్యారన్నారు.

త్వరలో ఆసెట్, ఆఈట్ పరీక్షల ఫలితాలను వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆసెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు.

### విశాఖ శ్రీ శారదాపీఠంలో
# రేపటి నుంచి దసరా వేడుకలు

- రోజుకో అవతారంలో రాజశ్యామల దర్శనం
- విశేషంగా ఆకట్టుకునే అమ్మవారి నిజరూప దర్శనం
- కోవిడ్ కారణాలతో పరిమిత సంఖ్యలో భక్తులకు అనుమతి





విశాఖపట్నం : దసరా శరన్నవరాత్రి వేడుకలకు విశాఖ శ్రీ శారదాపీఠం ముస్తాబైంది. పీఠాధిపతులు శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకల్లో పీఠం అధిష్టాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు రోజుకో అవతారంలో దర్శనమిస్తుంది. 17వ తేదీ ఉదయం మహా గణపతి పూజతో ప్రారంభమయ్యే నవరాత్రి వేడుకలు 25వ తేదీ వరకు కొనసాగుతాయి. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతుల శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి చేతులమీదుగా సాగే అభిషేక సేవలో శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుంది. ఈ ఉత్సవాల సమయంలో మాత్రమే అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించే వీలు కలుగుతుంది.

సకల జనావళికి భోగ మోక్షములు కల్పించాలన్న సంకల్పంతో విశాఖ శ్రీ శారదాపీఠం ఈ వేడుకల్లో శ్రీమత్ దేవీ భాగవత పారాయణం చేపడుతోంది.

నవరాత్రుల సమయంలో ఈ పారాయణ వింటే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం. ప్రతిరోజూ ఉదయం 9.30 నిముషాలకు ఈ పారాయణ మహాయజ్ఞం ప్రారంభమవుతుంది. రాజశ్యామల అమ్మవారి సన్నిధిలో ఉండే శ్రీ చక్రానికి ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవావరణ అర్చన నిర్వహిస్తారు.

ఈ అర్చన నిత్యం నిర్విరామంగా ఏడు గంటల పాటు సాగుతుంది.

శంకరాచార్య సాంప్రదాయ పీఠాల్లో మాత్రమే నిర్వహించే నవావరణ అర్చనకు విశేష ప్రాధాన్యత ఉంది.

నవరాత్రి వేడుకల్లో రాజశ్యామల అమ్మవారు బాలాత్రిపుర సుందరి, మహేశ్వరి, వైష్ణవి, లలితాత్రిపుర సుందరి, అన్నపూర్ణ, మహా సరస్వతి, మహాలక్ష్మి, మహిషాసుర మర్దని, విజయ దుర్గ అవతారాల్లో భక్తులను అనుగ్రహిస్తారని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు. కరోనా వ్యాధి కారణంగా పరిమిత సంఖ్యలో మాత్రమే భక్తులను అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం పీఠం సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు ఏర్పాట్లు చేసామని వివరించారు.

సుశిక్షితులైన దేవీ అలంకార భట్టర్ల చేతులమీదుగా అమ్మవారి అలంకరణ జరుగుతుందని తెలిపారు.

ప్రతిరోజు అమ్మవారిని స్తుతిస్తూ గాత్ర కచేరీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు స్వామి స్వాత్మానందేంద్ర వివరించారు.

# పాత నగరాన్ని అభివృద్ధి చేయండి

### - సీఎం జగన్‌తో ఎమ్మెల్యే వాసుపల్లి భేటీ



అమరావతి: విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పాత నగరాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ఈ క్రింది పనులను మంజూరు చేయాలని వినాయపూర్వకంగా కోరడ మైనది. అంగటిదిబ్బ భూ సమస్య అర్హులకు పట్టాల మంజూరు నిమిత్తం - ముస్లింల స్మశాన వాటిక కొరకు వక్ఫ్ బోర్డ్ కు 10 ఎకరాల భూమి ని మధురవాడ లో కేటాయింపు కొరకు 100 కోట్లతోలి ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ కొరకు డీపీర్ సమర్పించారు. 50 కోట్లతో ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియం పునరుద్ధరణ కొరకు డీపీర్ సమర్పించారు. 10 కోట్లతో ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ కనక మహా లక్ష్మీ అమ్మవారి ఆలయం అభివృద్ధి భాగంగా ఆలయాన్ని ఆనుకొని 1ఎకరా భూమిలి గోశాల నిమిత్తం సింహాచలం దేవస్థానం నుండి లి5ఎకరాల భూమిలి కేటాయింపు కొరకు 7 కోట్లతో 7 దేవాలయాలు పోర్ట్ వెంకటేశ్వర స్వామి, ఇసుక కొండ, జగన్నాధ స్వామి, విగ్నేశ్వర స్వామి, ఎరుకుమాంబ, ఓల్డ్ టౌన్ శివాలయం, కురుపాం మార్కెట్ & 3 సత్రాలు అభివృద్ధి కార్యక్రమాలు హాకర్స్ జోన్ నిమిత్తం లి20 కోట్లతోలి స్టేడియం ఎదురుగా ఉన్న జనతా బజార్ పునరుద్ధరణ 10కోట్లతోలి క్వీన్ మేరీ హై స్కూల్ ఆధునికీకరణ ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానానికి 2ఎకరాల భూమిలి కేటాయింపు కొరకు. 100కోట్లతోలి 60అడుగుల రోడ్డు వెడల్పు జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి కొరకు తగినంత సమయాన్ని కేటాయించి నందుకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేసారు. మరియు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మెయిల్ ద్వారా పంపించమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ని ముందుకు తీసుకొని వెళ్లాలని కోరారు.

## కనక మహాలక్ష్మి దేవస్థానం వద్ద నూతన రహదారి ప్రతిపాదనలను పరిశీలించిన జివిఎంసి కమిషనర్ డా.సృజన



విశాఖపట్నం : జివిఎంసి మూడవ జోనులోని 23వ వార్డు లోని కనక మహాలక్ష్మి గుడివద్ద ఇరుకుగా ఉన్న రహదారిని వెడల్పు చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేయాలని జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కనక మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద దేవస్థానం కార్యనిర్వహణ అధికారిని సూచించిన ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో ఇంజినీరింగు అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. తదుపరి పూర్తీ వివరాలు విన్న పిదప రోడ్డు ఏర్పాట్లు ప్రతిపాదనలను తయారు. చేయవలసినదిగా ఇంజినీరింగు అధికారులకు సూచించారు. ఏమైనా ప్రైవేటు ఆస్తులు ఉన్నట్లయితే గుర్తించ వలసినదిగా మూడవ జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అమ్మాజీని ఆదేశించారు. తదుపరి దేవాలయ అధికారిని కమిషనరును ఆలయంలోనికి తోడ్కొని వేదమంత్రాలతో దీవించి సత్కరించారు. ఈ పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ బి. సన్యాసి నాయుడు, ప్రధాన ఇంజినీరు వెంకటేశ్వర రావు, పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీరు గణేష్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు సత్యనారాయణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అమ్మాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను రద్దు చేయాలి

**- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ ముట్టడి**

**- పోలీసులకు ఎన్ఎస్‌యుఐ నాయకులకు మధ్య వాగ్వాదం**



విశాఖపట్నం : విద్యార్థుల ప్రాణాలతో ఆంధ్ర యూనివర్సిటీ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు యాదవ్ అన్నారు. పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు యాదవ్ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో విద్యార్థులతో కలిసి ఆంధ్ర యూనివర్సిటీ ముట్టడి జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా పరీక్షల నిర్వహణ పై యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకోవడం దారుణం అని అన్నారు. యూనివర్సిటీ ముట్టడిలో విద్యార్థులు పోలీసులతో వాగ్వాదము జరిగింది .వీ సీ బయటికి రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో పోలీసులు వైస్ ఛాన్సర్ తో స్థానిక చాంబర్ లో విద్యార్థి నాయకులతో సమావేశం నిర్వహించారు. దీనికి స్పందించిన యూనివర్సిటీ అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి పరీక్షలు రద్దు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. తుఫాన్ టైంలో పరీక్షలు నిర్వహించడం వల్ల అధిక సంఖ్యలో విద్యార్థులకు వ్యాప్తి చెందే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యామండలి అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సర్ లు రద్దుకు సహకరించాలని డిమాండ్ చేశారు .వేటంటనే ప్రకటించిన పరీక్షల షెడ్యూల్ ను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో త్వరలో ఛలో ఉన్నత విద్యా మండలి ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు, ఏపీ సి సి జనరల్ సెక్రటరీ జి ఎం నారాయణ రావు, సీనియర్ లీడర్స్ వేగి వెంకటేశ్వరరావు, జి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అనులేఖ, నేషనల్ కోఆర్డినేటర్ నరేష్ కుమార్ ,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ధ్రువకుమార్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గీతిక, జిల్లా అధ్యక్షులు తేజ, సిటీ ప్రెసిడెంట్ వెంకట తేజ, నాయుడు, రమ్య, సన్నీ, మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా వైకాపా ప్రభుత్వం

### - మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



గాజువాక : ఎటువంటి విపత్కర పరిస్థితిలలోనైన బాధితులకు అండగా వైకాపా ప్రభుత్వం ఉంటందని, వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 59వ వార్డు గణపతినగర్‌లో భారీ వర్షానికి రిటైనింగ్ వాల్ కూలి నిండుగర్భిణీతోపాటు కొడుకు దుర్మరణం చెందగా, భర్త, అత్త తీవ్రగాయాలతో కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. గురువారం భాధిత కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 8లక్షల చెక్కును మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరరావు, పశ్చిమ వైకాపా కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే మల్లా విజయప్రసాద్‌ల చేతులమీదుగా అందజేసారు. నగరంలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారీ వర్షాలకు కొండప్రాంతవాసులు, లోతట్టుప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇది పేదల ప్రభుత్వంమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. బాధితులను అన్నివిధాలుగా ఆదుకేనేందుకు చర్యలు చేపట్టామన్నారు. మల్లా విజయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 59వవార్డు అద్యక్షుడు పుర్రి శ్రీనివాసరావు బాధితులను ఎప్పటికప్పుడు వాదార్చుతూ తగిన సేవలను అందించడం అభినందనీయమని మంత్రి శ్రీనివాసరావు, మల్లా విజయప్రసాద్‌లు కొనియాడారు. ప్రతీ కార్యకర్త ప్రజలకు అండగా ఉంటు, ప్రభుత్వం తరుపున తగిన సేవలను అందజేయాలని సూచించారు. కెజిహెచ్‌లో వైద్యం పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 59వవార్డు వైకాపా అధ్యక్షుడు పుర్రిసురేష్, సీనియర్ నేత పొట్టిమూర్తి, 60వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి పి.వి.సురేష్, యూనియన్ నాయకులు నర్సింగ్ యాదవ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే జనవరి 10లోగా పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ సంస్థలకు తాగునీటి సదుపాయం కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు



విశాఖపట్నం : వచ్చే జనవరి 10వ తేదీ లోగా జిల్లా లోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీలకు, ఇతర ప్రభుత్వ సంస్థల భవనాలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు కోరారు. గురువారం నాడు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జల జీవన్ మిషన్ కార్యక్రమం పై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ , వ్యవసాయం, విద్య, మహిళా శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, డిఆర్ డిఏ, పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, హౌసింగ్, ఇ పి డి సి ఎల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ లో త్రాగునీరు, శానిటేషన్ విభాగం 2024 లోగా జాతీయ జల జీవన్ మిషన్ కార్యక్రమం క్రింద గ్రామీణ ప్రాంతంలో కొళాయి కనెక్షన్ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు సరఫరాకు సంకల్పించారని తెలిపారు.

ప్రధానమంత్రి గాంధీ జయంతి నాడు "వందరోజుల కార్యక్రమం" క్రింద వచ్చే జనవరి 10వ తేది లోగా గ్రామీణ ప్రాంతాలలోని అన్ని పాఠశాలలు , అంగన్ వాడీలు , ఇతర ప్రభుత్వ సంస్థల భవనాలకు కొళాయి కనెక్షన్ ల ద్వారా త్రాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రకటించారని అన్నారు.

ఇందులో భాగంగా రక్షిత, పరిశుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ పనులను పూర్తి చేసిన తరువాత గ్రామ పంచాయితీలు నిర్వహణ బాధ్యతలు చేపడతాయని తెలిపారు. కమ్యూనిటీలు పథకం విలువలో 10 శాతం మొత్తాన్ని నిర్వహణ వ్యయం క్రింద సమకూర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. 50 శాతం కంటే ఎక్కువ జనాభా ఎస్ సి, ఎస్ టి లు ఉన్న చోట పథకం విలువలో 5 శాతం మొత్తాన్ని నిర్వహణ వ్యయం క్రింద సమకూర్చు కుంటే సరిపోతుందని అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు నిర్ణీత ప్రొఫార్మాలో సత్వరమే వారి అవసరాలను గురించి వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ ఈ రవికుమార్, జిల్లా పంచాయితీ అధికారి కృష్ణకుమారి, ఐసిడి ఎస్ పిడి సీతామహాలక్ష్మి, సాంఘీక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు రమణమూర్తి, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా పరిషత్ డిప్యూటి సి ఇ ఓ నిర్మలాదేవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com